www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
29.02.2024
సంపుటి:2 సంచిక:136

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక




## 'బండి'కి మళ్లీ
# తెలంగాణ పగ్గాలు!
### బీజేపీ హైకమాండ్ పిలుపు

- హుటా హుటిన పయనమైన సంజయ్
- నేడు ఢిల్లీ లో పర్యటించనున్న కరీంనగర్ ఎంపీ
- రేపు జరగాల్సిన ప్రజాహిత యాత్ర ఎల్లుండికి వాయిదా
- కొత్త పదవితో పార్లమెంట్ సమరానికి సిద్ధం అవుతారని ప్రచారం

..మిగతా 2 లో



## రేవంత్ సారు..
# జీతాలు


- సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు బంద్
- మధ్యాహ్న భోజన కార్మికులకు చార్జీలు చంద్
- కోడి గుడ్డు బిల్లులు కూడా పెండింగ్ లోనే..
- మాజీ మంత్రి హరీశ్ రావు ట్వీట్

**విశాలభారతి,హైదరాబాద్:**

ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఆచరణలో మాత్రం మాట తప్పిందని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. గతేడాది డిసెంబర్ నెలకు సంబంధించి 10,632 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు, జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించి 12,660 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు అందలేదని ఆయన తెలిపారు. సమగ్ర శిశు ఉద్యోగులకు వేతనాలు, మధ్యాహ్న భోజన

..మిగతా 2 లో

## సద్దుమణిగిన
# సంక్షోభం..



- కాంగ్రెస్ పార్టీలో తిరుగుబాటు లేదు
- ప్రభుత్వం ఐదేళ్ల పాటు అధికారం మాదే
- బీజేపీ కుట్రలు ఫలించవు.. రంగంలోకి హైకమాండ్
- రాజీనామాపై సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు క్లారిటీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

రాజ్యసభ ఎన్నికల సందర్భంగా జరిగిన క్రాస్ ఓటింగ్‌తో హిమాచల్ ప్రదేశ్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఎమ్మెల్యేల తిరుగుబాటు, మంత్రి రాజీనామాతో రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు సర్కారు సంక్షోభంలో పడింది. దీంతో పదవి నుంచి దిగిపోయేందుకు సీఎం సిద్ధమైనట్లు వార్తలు హల్చల్ చేశాయి. సీఎం తన రాజీనామా లేఖను కాంగ్రెస్ హైకమాండ్‌కు పంపించినట్లు కూడా ప్రచారం జోరుగా సాగింది. అయితే, ఈ వార్తలపై సుఖు స్పందించారు. తాను రాజీనామా చేయడం లేదని స్పష్టం చేశారు. పార్టీలో తిరుగుబాటు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల పాటు అధికారంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యేల తిరుగుబావుటా**

మంగళవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆరుగురు కాంగ్రెస్ సభ్యులు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సుఖు ప్రభుత్వంపై సొంత పార్టీ ఎమ్మెల్యేలు తిరుగుబావుటా ఎగురవేశారు. మరోవైపు రాష్ట్ర మంత్రి విక్రమాదిత్య సింగ్ రాజీనామా చేయడంతో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. పార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాలను ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని, ప్రభుత్వంలో అవమానకర పరిస్థితులను ఎదుర్కొన్నానని సదరు మంత్రి ఆరోపించారు.

### బీజేపీ 'అవిశ్వాస' అస్త్రం


**అదే సమయంలో సీఎంపై అవిశ్వాసం తీర్మానం పెట్టేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు బుధవారం గవర్నర్‌ను కలిశారు. ఇక, క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన రెబల్ ఎమ్మెల్యేలు ఈ ఉదయం నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. సీఎం రాజీనామా చేయాలని అంతకుముందు వారు డిమాండ్ చేశారు. దీంతో పార్టీలో విభేదాలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ దిద్దుబాటుచర్యలు చేపట్టింది. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, హరియాణా మాజీ సీఎం భూపిందర్ సింగ్ హుడాను పరిశీలకులుగా రాష్ట్రానికి పంపించింది. మరోవైపు అసెంబ్లీలో బడ్జెట్ మూజువాణి ఓటుతో ఆమోదం పొందటంతో సంక్షోభం సద్దుమణిగినట్టేనని భావిస్తున్నారు.**

## ఓఆర్ఆర్ టు ఆర్ఆర్ఆర్ కు
# రేడియల్ రోడ్లు
### హెచ్ఎండీఏ పరిధిలోకి రోడ్డు



- హైదరాబాద్ ఈస్ట్ వెస్ట్ తారతమ్యాలు లేకుండా అభివృద్ధి
- తెలంగాణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- ప్రపంచంతో పోటీ పడదాం
- సీఎం రేవంత్ రెడ్డి

..మిగతా 2 లో



## బీఆర్ఎస్ మేడిగడ్డకు పోవాలె..
# క్షమాపణ చెప్పాలె

- రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- కమీషన్ల కోసమే ప్రాజెక్టులు కట్టిన గత ప్రభుత్వం
- లక్షకోట్లు ఖర్చు చేసినా.. లక్ష ఎకరాలకు నీళ్లియ్యలే..
- బీఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలపై ఫైర్ అయిన ఉత్తమ్

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. 'బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డ సందర్శనకు పోవాలె.. క్షమాపణ చెప్పాలె' అని అన్నారు. చీఫ్ ఇంజనీర్ కేసీఆర్ పోయి చూసి.. ప్రజలకు క్షమాపణ చెప్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారులకు ఆదేశాలు ఇచ్చాం.. బీఆర్ఎస్ వాళ్లకు అన్నీ చూపెట్టమని అని తెలిపారు. కాళేశ్వరంపై పెద్ద ఫ్రాడ్ చేసి.. ఉల్టా తమపై ఆరోపణలు చేయడం దుర్మార్గం అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కమిషన్ల కోసమే ప్రాజెక్టులు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ ఆరోపించారు. ప్రాజెక్టు పూర్తి అవ్వాలంటే.. రూ.లక్ష 47 వేల కోట్లు అవుతాయని తెలిపారు. బీఆర్ఎస్ రాజకీయంగా ట్విస్ట్ చేయాలి అని చూస్తుందని తెలిపారు. లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన ప్రాజెక్టు కింద లక్ష ఎకరాలు కూడా కొత్త ఆయకట్టు లేదని విమర్శించారు. మేడిగడ్డ కుంగినప్పుడు సీఎంగా కేసీఆర్ ఎందుకు స్పందించలేదని మంత్రి ప్రశ్నించారు.మేడిగడ్డ రిపేర్ గురించి అప్పుడు కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ దుయ్యబట్టారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి విచారణ అప్పగించాం.. ఎన్డీఎస్ఏ కి త్వరగా నివేదిక ఇవ్వండి అని కోరామన్నారు. ఇరిగేషన్ పై విజిలెన్స్ రిపోర్ట్ అందింది.. విజిలెన్స్ రిపోర్ట్ పై న్యాయ సలహాలు తీసుకుంటామని చెప్పారు. లీగల్ ఒపీనియన్‌తీసుకున్నాక చట్టపరమైన చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



## తెలంగాణకు
# మోడీ రాక

- మార్చి 4, 5 తేదీల్లో పర్యటన
- షెడ్యూల్ విడుదల
- ఆదిలాబాద్, సంగారెడ్డిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- 17 సీట్లు గెలవడమే లక్ష్యంగా ప్రచారం

..మిగతా 2 లో



## రాజీవ్‌గాంధీ హత్య కేసు దోషి కన్నుమూత

- 30 ఏళ్లకు పైగా జైలు శిక్ష
- సుప్రీంకోర్టు ఆదేశాలతో విడుదల
- కాలేయ వైఫల్యంతో మృతి
- శ్రీలంకకు మృతదేహం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో దోషి సంథాన్ కన్నుమూశాడు. 30 ఏళ్లకు పైగా జైలు శిక్ష అనుభవించి, సుప్రీంకోర్టు ఆదేశాలతో 2022 నవంబర్లో విడుదలైన అతడు బుధవారం చెన్నైలోని రాజీవ్ గాంధీ ఆస్పత్రిలో తుది శ్వాస విడిచాడు. కాలేయ వైఫల్యంతో అతడు మరణించినట్లు తెలుస్తోంది. ఉదయం 7.50 గంటలకు అతడు ప్రాణాలు కోల్పోయాడు. సంథాన్ అలియాస్ సుథేందిరరాజ (55)

..మిగతా 2 లో

# నేనే అసలైన హిందువును



- మాంసం తినను..రాముడి భక్తుడిని
- ఓట్ల కోసం భార్య పుస్తెలు అమ్ముకున్న చరిత్ర సంజయ్ ది
- గంగుల, సంజయ్ కుమ్మక్కయ్యారు
- బండి సంజయ్ పై మంత్రి పొన్నం సీరియస్ కామెంట్స్

..మిగతా 2 లో




విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
2
గురువారం,
29.02.2024
హైదరాబాద్

# ఓఆర్ఆర్ టు ఆర్ఆర్ఆర్ కు రేడియల్ రోడ్లు

- హెచ్ఎండీఏ పరిధిలోకి రోడ్లు
- హైదరాబాద్ ఈస్ట్ వెస్ట్ తారతమ్యాలు లేకుండా అభివృద్ధి
- తెలంగాణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- ప్రపంచంతో పోటీ పడదాం
- సీఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**



అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డుకు రేడియల్ రోడ్లకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో బుధవారం హెచ్ఎండీఏ, పురపాలక శాఖ అధికారులతో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్ మెంట్ పై సమీక్ష జరిపారు. మాస్టర్ ప్లాన్ 2050కి అనుగుణంగా విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రాంతాలను ఓ యూనిట్ గా తీసుకుని అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని.. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న ప్రాంతాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకు రావాలని చెప్పారు. హైదరాబాద్ ఈస్ట్ వెస్ట్ అనే తారతమ్యాలు లేకుండా నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా అభివృద్ధి జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు.
కాగా, తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకువస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో వెల్లడించారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనువైన ప్రాంతమని.. ప్రపంచంతో పోటీ పడుతోందని చెప్పారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రీజనల్ రింగ్ రోడ్డును త్వరలోనే తీసుకు వస్తామని పేర్కొన్నారు. రింగ్ రోడ్డు చుట్టూ మెట్రో రైల్ సదుపాయం కూడా కల్పిస్తామని అన్నారు. త్వరలో విజన్ 2050 దిశగా తాము ముందుకు వెళ్తున్నామని.. అర్బన్, రూరల్ తెలంగాణను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మహా నగరాన్ని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ఇలా 3 భాగాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని వివరించారు. అందుకు అనుగుణంగానే తాజాగా అధికారుల సమీక్షలో ఆదేశాలిచ్చారు.

# ‘బండి’కి మళ్లీ తెలంగాణ పగ్గాలు!

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్‌ఎంపీ బండి సంజయ్ రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు. పార్టీ హైకమాండ్ పిలుపుతో హుటాహుటిన ‘బండి’ హస్తినకు పయనమయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన నేడు ఢిల్లీలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల కేంద్ర కమిటీ పర్యవేక్షణ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొననున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లు సమీపిస్తున్న తరుణంలో బండి సంజయ్ కు కీలక పాత్ర అప్పగించబోతున్నారని తెలుస్తోంది. బీజేపీలో ఫైర్‌బ్రాండ్‌గా పేరొందిన బండి సంజయ్‌కు ఎంతో పేరు ఉంది. అపోజీషన్‌పై విరుచుకుపడుతారని పేరుంది. ఆయన రాష్ట్ర అధ్యక్షుడి పగ్గాలు చేపట్టిన తర్వాతనే పార్టీకి మంచి పేరొచ్చిందని తెలిపారు.
మాస్‌లీడర్‌గా గుర్తింపు పొందిన సంజయ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీ కి మద్దతు పలకడం రాబోయే ఎన్నికల్లో ఎడ్జ్ ఉందని బీజేపీ నేతల అభిప్రాయం. రేపటి ప్రజా యుద్ధ యాత్ర.. ఎల్లుండికి వాయిదా వేసినట్లు తెలిసింది. రాజకీయాల్లో డిప్లమాసీ మెయింటన్‌చేసే సీనియర్‌నేత యాత్రకు సంబంధించిన పని ఉందని చెప్పారు.

# రేవంత్ సారు.. జీతాలు

**మొదటిపేజీ తరువాయి**

కార్మికుల వంట ఛార్జీలు, కోడిగుడ్డు బిల్లులు పెండింగ్‌లో ఉండటంపై హరీశ్‌రావు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న భోజన కార్మికులకు 3 నెలల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి వంట ఛార్జీలు, కోడిగుడ్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బకాయిలను వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

# తెలంగాణకు మోడీ రాక

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పార్లమెంట్ ఎన్నికలకు తెలంగాణ సమాయత్తమవుతోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు కొన్ని స్థానాలకు దాదాపుగా ఎంపీ అభ్యర్థులను ఖరారు చేశాయి. మరోవైపు మిగతా అభ్యర్థుల కోసం కసరత్తు సాగుతోంది. ఇప్పటికే బీజేపీ కొన్ని సిట్టింగ్ స్థానాలకు సీట్లు ఖరారు చేసింది. మరోవైపు లోక్సభ ఎన్నికల ప్రచారం కూడా షురూ చేసింది. ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ నినాదంతో రాష్ట్రంలో విజయ సంకల్ప యాత్రలు చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 17 సీట్లు గెలవడమే లక్ష్యంగా ప్రచారంలో జోరు సాగిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రంలో పర్యటించనున్నారు. మార్చి 4,5 తేదీల్లో తెలంగాణలో పర్యటించనున్న మోదీ ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం పలు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు ఆదిలాబాద్లో బహిరంగ సభలో పాల్గొననున్నారు. మోదీ పర్యటనతో మార్చి 4వ తేదీన రాష్ట్రంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటన రద్దయింది.

**ప్రధాని మోదీ తెలంగాణ షెడ్యూల్ ఇదే :**

- మార్చి 4న ఆదిలాబాద్‌లో పర్యటించనున్న ప్రధాని మోదీ
- ఆదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న మోదీ
- అదే రోజున ఆదిలాబాద్ బహిరంగ సభలో పాల్గొననున్న ప్రధాని మోదీ
- అనంతరం రాజ్‌భవన్‌లో బస చేయనున్న ప్రధాని మోదీ
- మార్చి 5న సంగారెడ్డిలో పర్యటించనున్న ప్రధాని మోదీ

సంగారెడ్డిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల అనంతరం బహిరంగసభలో మోదీ ప్రసంగం
మరోవైపు రాష్ట్రంలో బీజేపీ విజయ సంకల్ప యాత్రలు జోరుగా సాగుతున్నాయి. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు కాంగ్రెస్ కుంభకోణాలు, బీఆర్ఎస్ వైఫల్యాలను బీజేపీ నాయకులు ప్రజలకు తెలియజేస్తున్నారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాలు, 114 అసెంబ్లీ సెగ్మెంట్లలో 5,500 కిలోమీటర్ల మేర యాత్రలు సాగనున్నాయి 106 సమావేశాలు, 102 రోడ్ షోలు ఇతర కార్యక్రమాలు ఉండనున్నాయి. మార్చి 2న ఇవి ముగియనున్నాయి. ఈ యాత్రల ముగింపు సభకు ప్రధాని మోదీ రానున్నారని బీజేపీ వర్గాలు తెలిపాయి. కానీ అనివార్య కారణాల వల్ల ప్రధాని పర్యటన రద్దయి మార్చి 4,5వ తేదీల్లో టూర్ ఖరారైంది.

# రాజీవ్‌గాంధీ హత్య కేసు దోషి కన్నుమూత

**మొదటిపేజీ తరువాయి**

శ్రీలంకకు చెందిన వ్యక్తి. 1991లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో దోషిగా తేలిన అతడు 3 దశాబ్దాలకు పైగా శిక్ష అనుభవించాడు. అతడితో పాటు అదే కేసులో శిక్ష అనుభవిస్తున్న మరో ఏడుగురిని సుప్రీంకోర్టు 2022లో విడుదల చేసింది. రాజీవ్ గాంధీ హత్య కేసులో తొలుత సంథాన్కు మరణశిక్ష పడింది. అనంతరం దాన్ని యావజ్జీవ శిక్షగా మార్చు చేశారు. 32 ఏళ్ల శిక్ష అనుభవించిన తర్వాత సుప్రీంకోర్టు ఆదేశాలతో రిలీజ్ అయ్యాడు. విడుదలైన ఏడుగురు శ్రీలంక దేశస్థులే కావడం, వారి వద్ద పాస్పోర్ట్లు, ట్రావెల్ డాక్యుమెంట్లు లేకపోవడం వల్ల వారిని తిరుచ్చి సెంట్రల్ జైలు ఆవరణలోనే ప్రత్యేక క్యాంప్ ఏర్పాటు చేసి ఉంచారు. ఇతర దోషులు విదేశాల్లో ఆశ్రయానికి విజ్ఞప్తి చేసుకోగా తనను శ్రీలంకకు తిరిగి పంపించేలా చర్యలు తీసుకోవాలని మద్రాస్ హైకోర్టును సంథాన్ ఆశ్రయించాడు. అక్కడ తన పెద్దమ్మతో కలిసి ఉంటానని విజ్ఞప్తి చేసుకున్నాడు. అయితే, సంథాన్ను శ్రీలంకకు పంపించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అతడి న్యాయవాది పుగలేంధి తెలిపారు. చికిత్స ఆలస్యం చేయడం వల్లే సంథాన్ మరణించాడని చెప్పారు. సంథాన్ మృతదేహాన్ని అతడి స్వస్థలమైన జాఫ్నాకు చట్టపరంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# నేనే అసలైన హిందువును

- మాంసం తినను..రాముడి భక్తుడిని
- ఓట్ల కోసం భార్య పుస్తెలు అమ్ముకున్న చరిత్ర సంజయ్ ది
- గంగుల, సంజయ్ కుమ్మక్కయ్యారు
- బండి సంజయ్ పై మంత్రి పొన్నం సీరియస్ కామెంట్స్

**విశాలభారతి,హైదరాబాద్:**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలంగాణలో రాజకీయం మరింత రసవత్తరంగా మారుతోంది. ముఖ్యంగా.. కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటలు తూటాల్లా పేలుతున్నాయి. ఎంపీ బండి సంజయ్ చేపట్టిన ప్రజాహిత పాదయాత్ర హుస్నాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీస్తోంది. పాదయాత్రలో భాగంగా బండి సంజయ్ చేసిన కామెంట్స్ తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఆయన చేసిన కామెంట్స్‌పై తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. ఎన్నికల్లో ఓట్ల కోసం భార్య మంగళ సూత్రాలను అమ్మకున్న వ్యక్తివి నువ్వు మాట్లాడుతున్నావా? అంటూ బండి సంజయ్‌పై మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు.
‘నేను హిందువును.. మాంసం తినను.. రాముని జన్మభూమి ఎక్కడ అని నేను అనలేదు. అలా అంటే సజీవ దహనానికి నేను సిద్ధం. అమ్మ ప్రస్తావన తీసుకువచ్చింది ఎవరు? హుస్నాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద మా అమ్మ ఆత్మఘోషిస్తుందని అన్న వెదవ ఎవడు? మళ్ళీ మా అమ్మ కాళ్ళు మొక్కుతా అంటున్నవా? బండి సంజయ్.. ఎప్పుడైనా కుటుంబ సభ్యుల గురించి మాట్లాడుకున్నామా? ఎన్నికల్లో ఓట్ల కోసం భార్య మంగళ సూత్రాలు అమ్మకున్న నీవు ఇలా మాట్లాడుతావా? ఎంపీగా గెలిస్తే నన్ను రాజీనామా చేస్తావా అంటావా? సిగ్గు ఉందా నీకు? గంగుల కమలాకర్, నువ్వు కుమ్మక్కు అయ్యారు’ అని తీవ్ర స్వరంతో, ఘాటైన వ్యాఖ్యలతో



బండి సంజయ్‌పై నిప్పులు చెరిగారు మంత్రి పొన్నం ప్రభాకర్.

# తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు

**- సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ**

**విశాలభారతి,హైదరాబాద్:**



తెలంగాణలో ఐఏఎస్ అధికారుల బదిలీలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మరో ఐదుగురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. మెదక్ కలెక్టర్‌గా రాహుల్ రాజ్, ఆదిలాబాద్ కలెక్టర్‌గా రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్‌గా స్నేహ శబరీశ్, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా బీహెచ్ సహదేవ్‌రావు, హైదరాబాద్ అదనపు కలెక్టర్‌గా హేమంత కేశవ పాటిల్ నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆరు గ్యారెంటీల్లో ఎన్ని హామీలు ఉన్నాయో తెలుసా?

- సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి సత్యవతి రాథోడ్ ఫైర్
- మహిళలను కించపరిచే విధంగా సీఎం వ్యాఖ్యలు
- ముఖ్యమంత్రి అనే సోయి ఉందా?
- రేషన్ కార్డులు ఉన్నోళ్లందరికి స్కీములు వర్తింపజేయాలి

**విశాలభారతి,హైదరాబాద్,:**



మహిళలను కించపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగానే రేవంత్ రెడ్డి భాష ఉందని.. ముఖ్యమంత్రి అనే సోయి ఆయనకు లేదని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ మహిళలను అగౌరవపర్చే విధంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డితో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు.

**అర్హులైన వారందికి స్కీములు ఇవ్వాలి**

కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఎన్ని హామీలు ఉన్నాయో రేవంత్ రెడ్డికి తెలుసా? అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల్లో మొత్తం 13 హామీలు ఉన్నాయని వివరించారు. మహాలక్ష్మీ పథకం కిందనే మూడు హామీలు ఉన్నాయని సత్యవతి రాథోడ్ గుర్తుచేశారు. మహిళలకు ఇస్తామన్న 2,500 రూపాయలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ 40 లక్షల మందికి మాత్రమే వర్తిస్తుందని.. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులకు ఈ స్కీం వర్తింపజేయాలని అన్నారు. గ్యాస్ కనెక్షన్లు కేవలం మహిళల పేరు మీద ఉంటేనే సబ్సిడీ వస్తుందని ప్రభుత్వం చెప్తోందని.. గ్యాస్ కనెక్షన్లు పురుషుల పేరు మీద ఉన్నా సబ్సిడీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం బోగస్ పథకంగా మారిందని ఆమె ఎద్దేవా చేశారు. పింఛన్లు 4,000 ఎప్పటి నుంచి అమలు చేస్తారని ప్రశ్నించారు.

**కౌలు రైతులను ఏ విధంగా గుర్తిస్తారు?**

రేవంత్ రెడ్డి పరుష పదజాలం మానుకోవాలని సత్యవతి రాథోడ్ హితవు పలికారు. రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో ఉన్నారని అన్నారు. తాను జైలుకు వెళ్లానని అందరిని జైలుకు పంపాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని విమర్శించారు. దళితులు, గిరిజనులకు బీఆర్ఎస్ ప్రభుత్వం 100 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చిందని సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంచిన ఉద్యోగ నియామక పత్రాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించినవే అని గుర్తుచేశారు. రాష్ట్రంలో కౌలు రైతులను ఏ విధంగా గుర్తిస్తారని ప్రశ్నించారు. రైతులకు ఇస్తామన్న బోనస్ ఏమైందన్నారు. మేడిగడ్డను రిపేర్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు.



# గల్ఫ్ బాధితులకు కేటీఆర్ పరామర్శ

- కుటుంబ సభ్యులతో ముచ్చటించిన ఎమ్మెల్యే
- కేటీఆర్‌కు మల్లేశం, రవి కృతజ్ఞతలు
- మా కోసం రూ. 30 లక్షల ఖర్చు పెట్టారు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



ఓ హత్య కేసులో దుబాయ్‌లో 20 ఏండ్లుగా జైలు శిక్ష అనుభవిస్తున్న తెలంగాణ బిడ్డలు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృషితో ఒక్కొక్కరుగా ఇండ్లకు చేరుతున్న సంగతి తెలిసిందే. కొద్దిరోజుల క్రితమే ఇద్దరు ఇంటికి చేరగా, గత బుధవారం సిరిసిల్ల అర్బన్ మండలం పెద్దూరుకు చెందిన అన్నదమ్ములు శివరాత్రి మల్లేశం (48), శివరాత్రి రవి (45) సొంతూరికి చేరారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే కేటీఆర్ పెద్దూరు గ్రామానికి బుధవారం వెళ్లారు. మల్లేశం, రవిని పరామర్శించారు కేటీఆర్. కుటుంబ సభ్యులతో ముచ్చటించి, బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్ కుటుంబ సభ్యులందరినీ ఆప్యాయంగా పలుకరించడంతో వారు సంతోషపడ్డారు. గల్ఫ్ జైలు నుంచి విడుదల చేయించినందుకు కేటీఆర్‌కు మల్లేశం, రవితో పాటు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.
కేటీఆర్ సార్ సాయంతోనే తాము విడుదలయ్యామని మల్లేషం పేర్కొన్నారు. తమ విడుదలకు రూ. 30 లక్షల దాకా మా కోసం ఖర్చు పెట్టారు. దుబాయ్‌లో న్యాయసేవల కోసం రూ. 13 లక్షలు, ఇతర ఖర్చులు పెట్టి ఇయ్యాల ఇంటి దాకా రప్పిచ్చిండ్రు. తమ కుటుంబ సభ్యులను చూడగానే ఆనందంతో కన్నీళ్లు వచ్చాయి. కేటీఆర్ సార్ దయతోనే వాళ్లను చూస్తున్నం. సార్‌కు రుణపడి ఉంటాం అని మల్లేశం తెలిపారు.

# కవిత లిక్కర్ కేసు విచారణ మళ్లీ వాయిదా

- ఈడీ నోటీసులను సవాల్ చేస్తూ సుప్రీంలో పిటిషన్
- తనపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దు
- ఈడీ నోటీసులు రద్దు చేయాలని పిటిషన్
- వచ్చే నెల 13వ తేదీకి వాయిదా వేసిన సుప్రీం

**విశాలభారతి,హైదరాబాద్:**



ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై విచారణ మళ్లీ వాయిదా పడింది. ఈడీ తనకు జారీ చేసిన సమన్లను రద్దు చేయాలంటూ ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే బుధవారం పిటిషన్‌పై విచారణ జరగాల్సి ఉండగా.. తగినంత సమయం లేకపోవడంతో మరో తేదీన విచారిస్తామని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. లిక్కర్ కేసులో ఈడీ తనకు జారీ చేసిన సమన్లు రద్దు చేయాలని.. తనపై ఎలాంటి బలవంతపు (అరెస్ట్ లాంటి) చర్యలు ఈడీ తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆమె పిటిషన్ వేశారు. దీనిని జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం ఇవాళ విచారణ జరపాల్సి ఉంది. అయితే తగినంత టైం లేకపోవడంతో.. వచ్చే నెల 13వ తేదీకి తదుపరి విచారణ వాయిదా వేస్తున్నట్లు తెలిపింది.
ఈడీ కార్యాలయానికి పిలవడంపై అభ్యంతరం
మద్యం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులపై ఎమ్మెల్సీ కవిత కిందటి ఏడాది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఒక మహిళను విచారించేందుకు ఈడీ కార్యాలయానికి పిలవడంపై ఆమె పిటిషన్ దాఖలు చేశారు. తమకు ఇచ్చిన నోటీసుల్లో ఇతరులతో కలిపి విచారిస్తామని చెప్పారని.. కానీ అలా చేయలేదని కవిత పేర్కొన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండానే మొబైల్ ఫోన్లు సీజ్ చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సీఆర్పీసీ సెక్షన్ 160 ప్రకారం ఓ మహిళను ఆమె ఇంటికి వెళ్లి మాత్రమే విచారించాల్సి ఉన్నా.. ఈడీ కార్యాలయానికి పిలవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఈ పిటిషన్‌ను సుప్రీం స్వీకరించింది. తన పిటిషన్‌కు నళినీ చిదంబరం, అభిషేక్ బెనర్జీ కేసులను ఆమె జత చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ మూడు వేర్వేరు కేసులని.. కలిపి విచారణ చేయడం సరికాదని.. కాబట్టి విడిగానే విచారణ జరుపుతామని ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది.



# ప్రశాంతంగా ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

- తొలి రోజు సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1
- పరీక్షకు 4 లక్షల మంది విద్యార్థులు హాజరు
- ఇంటర్మీడియట్ బోర్డు

**విశాలభారతి,హైదరాబాద్:**

ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు(సెకండ్ లాంగ్వేజ్ పేపర్ 1) ప్రశాంతంగా ముగిసినట్లు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు వెల్లడించారు. బుధవారం జరిగిన పరీక్షకు 5,07,754 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 4,88,113 మంది హాజరయ్యారు. 19,641 మంది విద్యార్థులు హాజరు కాలేదు. కరీంనగర్, నిజామాబాద్, జనగామ జిల్లాల్లో మాల్ ప్రాక్టీస్ కేసులు ఒక్కొక్కటి చొప్పున నమోదు అయ్యాయి. ఇక ఇంటర్ బోర్డు నుంచి నల్లగొండ, మెదక్, జనగామ, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి జిల్లాలకు అధికారులు వెళ్లి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.

# రేవంత్ తీరు జుగుప్సాకరం

- రాజకీయాలకు మగతనానికి సంబంధం ఏంటి?
- కేసీఆర్ తెలంగాణకు రోల్ మోడల్
- కాళేశ్వరంను రాజకీయం కోసమే వాడుతున్నారు
- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



సీఎం రేవంత్ రెడ్డిపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ అయ్యాక భాష మార్చుకుంటాడని అనుకున్నా. కానీ రోజు రోజుకు సహనాన్ని కోల్పోయి ప్రతిపక్షంపై దాడి చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హనుమ కొండలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలపై మాట్లాడుతున్న వారిపై దాడులు చేయడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాల్సిన సీఎం రేవంత్ రెడ్డి తీరు జుగుప్సాకరంగా ఉందని మండిపడ్డారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త రాష్ట్రమైన తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారు. కేంద్ర ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థల మెప్పు పొందారని గుర్తు చేశారు. తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని చెప్పారు.
కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయం కోసమే వాడుకుంటుందని విమర్శించారు. చిన్న చిన్న లోపాలు ఉంటే సరి చేసి రైతులకు నీళ్లందించాలి. ఏవైనా తప్పులు జరిగితే చర్యలు తీసుకోవాలని మేమే చెబుతున్నాం. అలాం 1టప్పుడు రాజకీయం చేయడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పేరుకే జాతీయ పార్టీ కానీ అదో కుటుంబ పార్టీ అని ఆరోపించారు. రాజకీయాలకు మగతనానికి సంబంధం ఏంటి? సోనియా, ప్రియాంక ఇద్దరు మహిళల నాయకత్వంలో పనిచేస్తూ మగతనం గురించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. మల్కాజ్‌గిరి సెగ్మెంట్ లో ఒక్క సీటు ఎందుకు గెలుచుకోలేకపోయావని ప్రశ్నించారు. కాళేశ్వరంపై చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టడానికే మేడిగడ్డకు బీఆర్ఎస్ వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఒక రాష్ట్రానికి సీఎం అనే విషయం గ్రహించి భాష మార్చుకోవాలని హితవు పలికారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily


# నెల్లూరు, కర్నూలు వైసీపీ ఎంపీ అభ్యర్థులు ఫిక్స్

- కర్నూలు, నెల్లూరు ఎంపీ అభ్యర్థులపై వైసీపీలో క్లారిటీ
- ఒకట్రెండు రోజుల్లోనే ప్రకటించే అవకాశం
- లిస్టులో ఐఏఎస్ అధికారి పేరు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** నెల్లూరు, కర్నూలు లోక్‌సభ స్థానాల అభ్యర్థులకు సంబంధించి వైఎస్ఆర్సీపీ ఓ క్లారిటీకి వచ్చినట్లు తెలుస్తోంది. ఆయా స్థానాలలో కొత్తవారిని బరిలో దింపే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైసీపీ తరుపున నెల్లూరు లోక్‌సభ స్థానానికి ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడు శరత్ చంద్రారెడ్డిని బరిలో దించాలని వైసీపీ అధిష్టానం ఆలోచిస్తోంది. అరబిందో ఫార్మా డైరెక్టర్‌గా ప్రస్తుతం శరత్‌చంద్రారెడ్డి కొనసాగుతున్నారు. అయితే నెల్లూరు వైసీపీ సీనియర్ లీడర్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో శరత్ చంద్రారెడ్డిని బరిలోకి దింపాలని వైఎస్ జగన్ భావిస్తున్నట్లు సమచారం. మరోవైపు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో శరత్ చంద్రారెడ్డి నిందితునిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఎపీ టికెట్ ఇవ్వాలా లేదా వేరేవారిని ఎవరైనా బరిలో నిలపాలా అనే దానిపైనా కూడా వైసీపీ పార్టీలో చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పార్టీ మీద అసంతృప్తితో ఎంపీ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి త్వరలోనే సైకిల్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. ఇప్పటికే టీడీపీ నేతలు ఆయనతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఒకట్రెండు రోజుల్లో ఆయన టీడీపీలో చేరతారనే ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో కర్నూలు ఎంపీ అభ్యర్థిగా ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్‌ను బరిలో నిలపాలని వైఎస్ జగన్ భావిస్తున్నట్లు సమాచారం. ఇంతియాజ్ అహ్మద్ ప్రస్తుతం సెర్ప్ సీఈవోగా, సీసీఎల్ఏ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. టికెట్ ఖరారయ్యే పక్షంలో ఆయన తన పదవికి రాజీనామా చేస్తారని తెలుస్తోంది. దీనిపైనా ఒకట్రెండు రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉందని వైసీపీ వర్గాలు చెబుతున్నారు.

# నా నాలుగో పెళ్లాం నువ్వే జగన్

## తాడేపల్లిలో తెలుగుజన విజయకేతనం సభ

- ఆవేశంగా ప్రసంగించిన జనసేనాని పవన్ కళ్యాణ్
- పాతాళానికి తొక్కుతానంటూ తీవ్ర వ్యాఖ్యలు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద జనసేనాని పవన్ కళ్యాణ్ తీవ్ర విమర్శలు చేశారు. తాడేపల్లిగూడెంలో జరిగిన టీడీపీ, జనసేన ఉమ్మడి సమావేశం తెలుగుజన విజయకేతనం సభలో పాల్గొన్న పవన్ కళ్యాణ్.. ఆవేశపూరితంగా ప్రసంగించారు. ఇప్పటిదాకా పవన్ కళ్యాణ్‌లో శాంతి, మంచితనం మాత్రేమ చూశారన్న జనసేనాని.. ఇకపై మరో పవన్ కళ్యాణ్‌ను చూస్తారంటూ హెచ్చరించారు. వైసీపీ గూండాయిజాన్ని సహించేది లేదని.. మక్కెలు విరగ్గొట్టి మడత మంచంలో పడేస్తామని వార్నింగ్ ఇచ్చారు. సీఎం జగన్‌ను పాతాళానికి తొక్కకపోతే తన పేరు పవన్ కళ్యాణే కాదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోవైపు వైసీపీ నేతలు పదే పదే తన పెళ్లిళ్లపై మాట్లాడటం మీద పవన్ కళ్యాణ్ ఘాటుగా రియాక్టయ్యారు. సీఎం జగన్ తన పెళ్లిళ్లపై చేస్తున్న విమర్శలకు ఘాటుగా సమాధానమిచ్చారు. తనతో స్నేహం అంటే చనిపోయే వరకూ ఉంటుందన్న పవన్ కళ్యాణ్.. శత్రుత్వం అవతలివాడు చనిపోయే వరకూ ఉంటుందని అన్నారు. మాట్లాడితే మూడు పెళ్లిళ్లు, రెండు విడాకులు అంటారంటూ మండిపడ్డారు. జగన్ పదేపదే తనకు నాలుగు పెళ్లిళ్లు అని విమర్శిస్తారన్నారు. ఇక తానూ తెలుగు మీడియంలోనే చదువుకున్నానన్న పవన్ కళ్యాణ్.. వైసీపీ నేతల్లా మాట్లాడేందుకు తనకు సంస్కారం అడ్డువస్తోందన్నారు. పవన్ కళ్యాణ్ అంటే ఈ రాష్ట్ర భవిష్యత్తు, జగన్‌ను అధఃపాతాళానికి తొక్కే వామనుడి పాదం అని అన్నారు. జగన్‌ను అధఃపాతాళానికి తొక్కకపోతే నా పేరు పవన్ కళ్యాణేకాదంటూ హెచ్చరించారు. పొత్తులో భాగంగానే 24 అసెంబ్లీ సీట్లు తీసుకున్నానన్న పవన్ కళ్యాణ్.. 24 సీట్లేనా అని అవతలి పక్షం విమర్శించిందని అన్నారు. బలి చక్రవర్తి కూడా వామనుడిని చూసి ఇంతేనా అన్నారనీ.. నెత్తిన కాలుపెట్టి తొక్కితే ఎంతో తెలుస్తుందన్నారు. గాయత్రి మంత్రం కూడా 24 అక్షరాలేనన్న పవన్ కళ్యాణ్.. అంకెలు లెక్కపట్టవద్దని విపక్షాలకు సలహా ఇచ్చారు. అలాగే తనకు సలహాలు ఇచ్చేవాళ్లు అవసరం లేదని.. యుద్ధం చేసేవాళ్లు కావాలని వ్యాఖ్యానించారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబును జైల్లో వేస్తే బాధవేసిందన్న పవన్ కళ్యాణ్.. రాష్ట్ర బాగు కోసమే తాను కూటమిని ప్రతిపాదించినట్లు చెప్పుకొచ్చారు. జనసేన, టీడీపీ నేతలు సహకరించుకుంటే భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు.

## జగన్ కు సినిమా చూపిస్తా : చంద్రబాబు

- తాడేపల్లిగూడెంలో టీడీపీ, జనసేన జెండా సభ
- సుమారు ఏడు లక్షలమంది వచ్చినట్లు అంచనా
- ఇక ఏపీ అన్‌స్టాపబుల్ అంటూ చంద్రబాబు సంతోషం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే.. వైసీపీకి సినిమా చూపిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. టీడీపీ, జనసేన కూటమిని సూపర్ హిట్‌గా అభివర్ణించిన చంద్రబాబు.. వైసీపీ ఐదేళ్ల పాలన అట్టర్ ఫ్లాప్ అంటూ ఎద్దేవా చేశారు. తాడేపల్లిగూడెంలో టీడీపీ , జనసేన ఉమ్మడిగా నిర్వహించిన జెండా సభ వేదికగా మాట్లాడిన చంద్రబాబు.. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసమే టీడీపీ, జనసేన పార్టీలు కలిశాయని తెలిపారు. వచ్చే ఎన్నికలు ఏపీకి ఎంతో కీలకమన్న చంద్రబాబు.. వైసీపీపై టీడీపీ, జనసేన కార్యకర్తలు కలిసి పోరాడాలని సూచించారు. హైదరాబాద్ కంటే మిన్నగా ఉండాలని అమరావతి రాజధానికి ప్రణాళిక సిద్ధం చేశామన్న చంద్రబాబు.. జగన్ సీఎం అయ్యాక అరాచకపాలనతో నాశనం చేశారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని జగన్ అపహాస్యం చేశారన్న చంద్రబాబు.. మహానటుడు చిరంజీవిని సైతం అవమానించారని అన్నారు. వైసీపీ వేధింపులు తట్టుకోలేక క్రికెటర్ హనుమ విహారి పారిపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. సొంత చెల్లెలు షర్మిలను సైతం తరిమేశారని చంద్రబాబు విమర్శించారు. జగన్ అరాచకాలకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందన్న చంద్రబాబు.. అట్టర్ ఫ్లాప్ సినిమాలకు సీక్వెల్ ఉండదనీ, అలాగే వైసీపీ మరోసారి అధికారంలోకి వచ్చేదీ ఉండదని అన్నారు. కుప్పం ప్రాంతానికి నీళ్ల పేరిట జగన్ నాటకాలు వేశారన్న చంద్రబాబు..ఒక్క రోజులోనే అంతా సర్దుకొని పోయారని సెటైర్లు వేశారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో తనకు లక్ష ఓట్ల మెజారిటీ ఖాయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేన కూటమి విన్నింగ్ టీమ్ అని చెప్పిన చంద్రబాబు .. వైసీపీ చీటింగ్ టీమ్ అంటూ ఎద్దేవా చేశారు.

# బ్రిటిష్ పాలన చేస్తున్న జగన్ : బాలకృష్ణ

- తాడేపల్లిగూడెం సభలో బాలయ్య స్పీచ్
- ఎన్టీఆర్ విప్లవాత్మక పథకాలు తీసుకువచ్చారని వెల్లడి
- చంద్రబాబు కూడా ఎన్టీఆర్ బాటలో పార్టీని ముందుకు తీసుకెళుతున్నారు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తాడేపల్లిగూడెం సభలో ప్రసంగించారు. వేదికపై ఉన్న అందరికీ ఆయన అభివాదం తెలిపారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అనగానే సభలో ఉన్న జనసైనికులు కేరింతలు కొట్టారు. అనంతరం బాలకృష్ణ తన ప్రసంగం కొనసాగిస్తూ... తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు ప్రజా సంక్షేమం కోసం విప్లవాత్మక పథకాలు తీసుకువచ్చారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలను అధికారం పీఠంపై ఎక్కించారని తెలిపారు. ఆ తర్వాత చంద్రబాబు కూడా ఎన్టీఆర్ చూపిన బాటలోనే పార్టీని ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. టీడీపీకి ఉన్న బలం కార్యకర్తలేనని బాలయ్య పునరుద్ఘాటించారు. వైసీపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని, ముఖ్యంగా, రాష్ట్రంలో రైతు ఉనికే లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం... నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం అంటూ శ్రీ శ్రీ కవితను ఉదహరించారు. ఏపీలో పాలన కూడా ఇదే తరహాలో ఉందని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం చేసిన పనులను మెచ్చుకోకుండా, తాము కూడా ఏమీ చేయకుండా, కొందరు కోడిగుడ్డుపై ఈకలు పీకే బ్యాచ్ పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని బాలయ్య తనదైన శైలిలో ధ్వజమెత్తారు. "మేం చేసింది ఏమిటో చూపిస్తాం రండి... మీరేం చేశారో చెప్పమని సూటిగా ప్రశ్నిస్తున్నా. చర్చిద్దాం రమ్మంటే రారు... అధికారం ఉంది కదా అని మాట్లాడితే ఎలా. బ్రిటీష్ పాలన తరహాలో కులాలు, మతాలు, వర్గాల మధ్య చిచ్చు పెట్టి కుట్ర రాజకీయాలు చేస్తున్నారు" అంటూ విమర్శించారు. ఇవాళ తాడేపల్లిగూడెం సభకు హాజరైన జన సందోహాన్ని చూస్తుంటే టీడీపీజనసేన కూటమి విజయం తథ్యం అని చెప్పవచ్చని అన్నారు. ఓటు అనే ఆయుధాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# రైతులకు జగన్ సర్కార్ మరో గుడ్‌న్యూస్

- ఆక్వా రైతులకు మరో శుభవార్త
- మార్చి 1 నుంచి వారికి సబ్సిడీ విద్యుత్
- వంద కౌంట్ రొయ్యలకు కేజీకి రూ.245 ధర



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఆక్వా రైతులకు జగన్ సర్కార్ శుభవార్త చెప్పింది. అర్హులైన ఆక్వా రైతులందరికీ సబ్సిడీపై విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రరావు, బొత్స సత్యనారాయణ, డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలిపారు. విజయవాడలోని మంత్రి పెద్దిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆక్వా సాధికారికత కమిటీ సమావేశం నిర్వహించారు. ఇటీవల ఈ-ఫిష్ సర్వే ద్వారా ఆక్వా జోన్ పరిధిలో 10 ఎకరాల్లోపు అర్హత పొందిన 3,467 విద్యుత్ కన్‌క్షన్లకు మార్చి ఒకటో తేదీ నుంచి విద్యుత్ సబ్సిడీ వర్తింపజేయాలని డిస్కమ్‌లను ఆదేశిస్తూ తీర్మానం చేశారు. రాష్ట్రంలో 4,68,458 ఎకరాల్లో ఆక్వా సాగవుతుండగా, దానిలో 3,33,593.87 ఎకరాలు ఆక్వాజోన్ పరిధిలో 10 ఎకరాల్లోపు ఉన్నట్టుగా ఈ-ఫిష్ సర్వే ద్వారా నిర్ధారించారు. మొత్తం 66,993 విద్యుత్ కనెక్షన్లలో ఇప్పటికే ఆక్వా జోన్ పరిధిలో అర్హత పొందిన 50,605 కనెక్షన్లకు విద్యుత్ సబ్సిడీ వర్తింపజేస్తుండగా.. తాజాగా కమిటీ ఆమోదంతో ఆ సంఖ్య 54,072కు పెరిగింది. ఆక్వా రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా రూ.3,306.5 కోట్లు విద్యుత్ సబ్సిడీని డిస్కమ్‌లకు చెల్లించిందన్నారు మంత్రులు. తాజాగా అర్హత పొందిన కనెక్షన్లకు ఏటా రూ.55 కోట్లు అదనపు భారం పడనుందని మంత్రులు తెలిపారు. ఆక్వా రైతాంగానికి అండగా నిలిచేందుకు సీఎం వైఎస్ జగన్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని.. నాణ్యమైన సీడ్ సరఫరా విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఇక నుంచి అప్సడా అనుమతి పొందిన తర్వాతే విదేశాల నుంచి బ్రూడర్స్‌ను దిగుమతి చేసుకోవాలని.. అలా చేయని కంపెనీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తగా విద్యుత్ కనెక్షన్లు పొందేవారిలో అర్హులను గుర్తించి సబ్సిడీ వర్తింపజేసేందుకు మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తామన్నారు.

# శ్రీకాళహస్తీలో అపచారం.. రావణాసురుడి తల మిస్సింగ్



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అపచారం జరిగింది. ధర్మకర్తల మండలి నిర్లక్ష్యంతో.. అధికారులు తలలు పట్టుకోవాల్సి వచ్చింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం నెల్లూరు జిల్లాకు చెందిన భక్తులు శ్రీకాళహస్తి ఆలయానికి రావణాసురుడి విగ్రహాన్ని బహూకరించారు. అయితే తయారు చేసే సమయంలో చూసుకోకుండాపొరపాటున జరిగిందో.. నిర్లక్ష్యమో తెలియదు కానీ.. దశకంఠుడు అయిన రావణుడు కాస్తా నవకంఠుడిగా మారిపోయాడు. పది తలల రావణుడు కాస్తా తొమ్మిది తలల రావణాసురుడిగా మారిపోయాడు. ఈ విషయంపై ఇప్పుడు భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా.. మార్చి ఆరోతేదీన రావణాసురుడి వాహన సేవ జరగనుంది. ఈ వాహనసేవ కోసం రావణాసురుడి వాహనాన్ని సిద్ధం చేశారు. ఇందుకోసం నెల్లూరు చెందిన భక్తులు రావణాసురుడి విగ్రహాన్ని ఆలయానికి బహూకరించారు. అయితే విగ్రహాన్ని తయారుచేసే సమయంలో పది తలలతో తీర్చి దిద్దాల్సింది పోయి.. 9 తలలతోనే రావణ బ్రహ్మ విగ్రహం రూపొందించారు. అయితే ఇది గుడి వద్దకు చేరేవరకూ అటు రూపకర్తలు, ఇటు ధర్మకర్తల మండలి సిబ్బంది తప్పును గ్రహించలేకపోయారు. ఆలయం వద్ద ఈ విగ్రహాన్ని గమనించిన భక్తులు.. ధర్మకర్తల మండలి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రావణాసురుడికి ఎన్ని తలలు ఉంటాయనే కనీస అవగాహన ధర్మకర్తల మండలికి లేదా అంటూ భక్తులు విమర్శిస్తున్నారు.



# వంగవీటి రాధాపై వైసీపీ ఫోకస్..!

- పార్టీ బంపర్ ఆఫర్ ఇచ్చిన జగన్ సర్కార్
- టికెట్ల ప్రకటన తర్వాత టీడీపీ, జనసేనలో అసమ్మతి
- కృష్ణా జిల్లా వైసీపీ నేతలు ముమ్మర ప్రయత్నాలు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఎన్నికల వేళ.. రాజకీయాలు రోజురోజుకు ఉత్కంఠగా మారుతున్నాయి. వైసీపీలో అసంతృప్తులంతా ఎవరి దారి వారు చూసుకుంటుంటే.. టికెట్ల ప్రకటన తర్వాత టీడీపీ, జనసేనలో మొదలైన లుకలుకలను ఆయుధంగా మార్చుకోవాలని అధికార పార్టీ భావిస్తోంది. ఇప్పుడు బెజవాడ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వంగవీటి రాధాను మళ్లీ పార్టీలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తోంది వైసీపీ. వంగవీటి రాధాపై వైసీపీ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. రాధాను తిరిగి వైసీపీలోకి తీసుకువచ్చేందుకు కృష్ణా జిల్లా వైసీపీ నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. రాధాతో మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నాని మంగళవారం సమావేశమయ్యారు. వైసీపీలో చేరాలని, బందరు ఎంపీ సీటు రెడీగా ఉందని ప్రతిపాదించినట్లు రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా.. వైసీపీలో చేరికపై రాధా నుంచి క్లారిటీ రాలేదని సమాచారం. గతంలోనే రాధా వైసీపీలో చేరాలని పలు సమావేశాలు జరిపారు వైసీపీ కీలక నేతలు. టీడీపీ నుంచే రాధాకు పోటీ చేసే అవకాశం వస్తుందని భావిస్తున్నట్టు రాధా వర్గం చెబుతోంది. రాధాకి టికెట్ ఆశిస్తున్నట్టు ప్రచారం జరిగిన బెజవాడ సెంట్రల్, ఈస్ట్ టికెట్లను ఇప్పటికే చంద్రబాబు అనౌన్స్ చేయడం గమనార్హం. ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. టికెట్ల ప్రకటనలతో రాజకీయం వేడెక్కుతున్న సమయంలో రాధాను కొడాలి నాని డైరెక్ట్‌గా పార్టీలోకి ఆహ్వానించడంతో.. ఏం జరగబోతోంది.. విజయవాడ పాలిటిక్స్‌లో సంచలనాలు చూడబోతున్నామా అనే చర్చ జరుగుతోంది.




# నెల్లూరులో వైసీపీకి మరో షాక్

- నెల్లూరులో వైఎస్సార్‌సీపీకి మరో ఎదురు దెబ్బ
- పార్టీకి డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ గుడ్ బై
- ఆయన వెంట మరో నలుగురు కార్పొరేటర్లు రాజీనామా

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** నెల్లూరులో వైఎస్సార్‌సీపీకి షాక్ తగిలింది. నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ బాబాయి రూప్‌కుమార్‌తో పాటు నలుగురు కార్పొరేటర్లు, మైనార్టీ నేతలు పార్టీకి రాజీనామా చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత, పార్టీలో నెలకొన్న పరిస్థితుల కారణంగానే గుడ్ బై చెప్పాల్సి వస్తోందన్నారు. ఇటీవల జరిగిన పరిణామాలు బాధించాయని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి సేవ చేశానని.. పార్టీ కోసం కష్టపడ్డాం.. పోరాడాం.. సొంతదిగా అనుకున్నామన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో రాజీనామా చేస్తున్నామని.. తనను ఆదరించిన నెల్లూరు నగర ప్రజలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్ కార్యాచరణపై అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ కోసం ఎంతో కష్టపడ్డామన్నారు. ఓదార్పు యాత్ర, ప్రజాసంకల్ప యాత్ర కోసం పని చేశామని గుర్తు చేసుకున్నారు. పార్టీ ఆశీస్సులతో ఈ స్థాయికి వచ్చామంటే జగన్ కారణం అన్నారు. పార్టీలో సముచితమైన స్థానం ఇచ్చారని.. కానీ ఏడాదిన్నరగా జరుగుతున్న పరిణామాలు మాత్రం తమను బాధించాయన్నారు. అందుకే పార్టీని వీడాల్సి వస్తుందన్నారు రూప్‌కుమార్. బాబాయి రూప్‌కుమార్‌కు కొంతకాలంగా అబ్బాయి మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మధ్య విభేదాలు నడిచాయి. తన అనుచరులపైనా దాడులు జరిగాయని రూప్‌కుమార్ ఆరోపించారు.. ఆ తర్వాత పార్టీలో ఎవరి పని వారు చేసుకుంటున్నారు. ఇంతలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌ను నెల్లూరు నుంచి నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. అలాగే నెల్లూరు సిటీ అభ్యర్థిగా డిప్యూటీ మేయర్ మహ్మద్ ఖలీల్ అహ్మద్ నియమించారు. ఇలా పరిణామాలు మారిపోయాయి. ఇంతలో వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేశారు. ఆయనకు రూప్‌కుమార్ కూడా మద్దతు తెలిపారు. ఆయనతో కలిసి టీడీపీ నాయకుల్ని కూడా కలిశారు.

# వైసీపీకి ఒంగోలు ఎంపీ రాజీనామా

- గౌరవం లేదని వెల్లడించిన మాగుంట
- సీఎం జగన్ పర్యటనకు ఆహ్వానం అందలేదు
- జనసేన - టీడీపీ కూటమిలో చేరే అవకాశం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఒంగోలు ఎంపీ, మాగుంట శ్రీనివాసులురెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీలో గౌరవం లేకపోవడం వల్ల పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ఒంగోలులో ప్రకటించారు. పార్టీకి రాజీనామా చేయడం బాధాకరంగా ఉందన్నారు. తనకు ఈగోలు, అహం లేవని, ఉన్నది కేవలం ఆత్మగౌరవం మాత్రమేనని, దాన్ని కాపాడుకునేందుకు వైసీపీని వీడుతున్నట్టు ఎంపీ మాగుంట తెలిపారు. ఎంపీ పదవీకాలం ముగిసిపోయినందున ఆ పదవికి రాజీనామా చేయడం లాంఛనమే అన్నారు. ఏ పార్టీలో చేరతామన్నది తరువాత చెబుతామని తెలిపారు. ప్రస్తుతానికి వైసీపీకి రాజీనామా చేస్తున్నట్టు స్పష్టం చేశారు. ఈ ఐదేళ్ళ కాలంలో తనకు సహకరించిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఇతర వైసీపీ పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు ఎంపీ మాగుంట పార్టీకి రాజీనామా చేసినట్టు ప్రకటించిన కొద్దిసేపటికే మాగుంట కార్యాలయంపై ఎగురుతున్న వైసీపీ జెండాను కార్యాలయం సిబ్బంది తొలగించారు. ఒంగోలులో మాగుంట కుటుంబం 1991 నుంచి 33 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నామని రాజీనామా చేసే ముందు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి భావోద్వేగంతో మాట్లాడారు. తమ కుటుంబ సభ్యులు 8 సార్లు పార్లమెంటుకు, రెండుసార్లు అసెంబ్లీకి, ఒకసారి ఎమ్మెల్సీగా పోటీ చేశామన్నారు. మాగుంట అంటే ఒక బ్రాండ్ అని అభిమానులు చెబుతారన్నారు. మాకు ఈగో లేదు, అహం లేదు, ఆత్మగౌరవం మాత్రమే ఉందన్నారు. గౌరవం కోసమే రాజకీయాలు చేస్తున్నామని, ఆ గౌరవం నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నామన్నారు. తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని రానున్న ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ నుంచి పోటీ చేయించాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుత రాజకీయాలు చాలా బాధాకరంగా ఉన్నాయని, తన ఆత్మ గౌరానికి సంబంధించిన విషయం కాబట్టి రాజీనామా చేయక తప్పడం లేదన్నారు.




# 98 ఎకరాల్లో వైసీపీ సిద్ధం సభ

- మార్చి 10న మేదరమెట్లలో సిద్ధం సభ
- ఏర్పాట్లను పరిశీలించిన విజయసాయిరెడ్డి
- ఇదే చివరి సిద్ధం సభ

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** బాపట్ల జిల్లా మేదరమెట్లలో నిర్వహించే సిద్ధం సభకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఇప్పటికే మూడు సిద్ధం సభలు పూర్తికాగా.. నాలుగో సభ మరింత గ్రాండ్‌గా ఉండేలా వైసీపీ నేతలు ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నాలుగో సిద్ధం సభ బాపట్ల జిల్లా మేదరమెట్లలో మార్చి పదో తేదీన జరుగుతుందని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడించారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మార్చి మూడో తేదీన మేదరమెట్లలో సిద్ధం సభ జరగాల్సి ఉంది. అయితే మేదరమెట్ల జాతీయ రహదారి వద్ద మార్చి 3 న నిర్వహించ తలపెట్టిన సిద్ధం సభను మార్చి పదో తేదీన జరపాలని నిర్ణయించినట్లు విజయసాయిరెడ్డి వెల్లడించారు. సిద్ధం సభలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందోన్న విజయసాయిరెడ్డి .. మేదరమెట్ల సిద్ధం సభకు వచ్చేందుకు ఇప్పటివరకు 7 లక్షల మందికి పైగా సంసిద్ధత వ్యక్తం చేశారని తెలిపారు. మొత్తం15 లక్షల మంది సభకు వస్తారని అంచనా వేస్తున్నామని చెప్పారు. 98 ఎకరాల విస్తీర్ణంలో సభ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పార్కింగ్ కోసం కూడా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు విజయసాయిరెడ్డి వివరించారు. మేదరమెట్ల సభకు గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి వైసీపీ కార్యకర్తలు, మద్దతుదారులు వస్తారని అన్నారు. ప్రభుత్వ పథకాలు, పాలనపై పార్టీ కేడర్, ప్రజలకు జగన్ దిశానిర్దేశం చేస్తారని విజయసాయిరెడ్డి చెప్పారు. మరోవైపు ఏపీలో ఎన్నికలు ఎప్పుడు జరగవచ్చనే దానిమీద విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మార్చి 13, 14వ తేదీలలో ఎన్నికల ప్రకటన వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఏప్రిల్ రెండో వారంలో ఎన్నికలు ఉండొచ్చని అంచనా వేశారు. మరోవైపు గతంలో ఏ రాజకీయ పార్టీ చేపట్టని కార్యక్రమాలను వైసీపీ ప్రభుత్వం చేసిందన్న విజయసాయిరెడ్డి.. ప్రజల స్పందన చూస్తే 175 కి 175 సీట్లు వస్తాయనే నమ్మకం కలుగుతోందని అన్నారు.



# భువనగిరి మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం

- **చైర్మన్ గా పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఎన్నిక**
- **వైస్ చైర్మన్ గా బిజెపి కౌన్సిలర్ మాయ దశరథ**
- **స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ ఆధ్వర్యంలో ఎన్నిక**

**విశాలభారతి,భువనగిరి:**

భువనగిరిలో నెలకొన్న పొలిటికల్ థ్రిల్లింగ్ కు తెరపడింది. కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు తర్వాత క్షేత్రస్థాయిలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. భువనగిరి మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొని సత్తా చాటింది. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నిక స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయ శ్రీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.

**అన్నీ తానై..**

ఈ ఎన్నికకు 29 మంది కౌన్సిలర్లు, ఎక్స్ అఫిషియో సభ్యుడు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ పార్టీకి చెందిన 29వ వార్డు కౌన్సిలర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ను కౌన్సిలర్ జిట్టా వేణు గోపాల్ రెడ్డి ప్రతిపాదించగా కాంగ్రెస్ కౌన్సిలర్ కైరకొండ వెంకటేష్ బలపర్చారు. మొత్తం 17 మంది కౌన్సిలర్లు, ఎక్స్ అఫిషియో సభ్యుడుతో చేతులు ఎత్తి పోతంశెట్టి వెంకటేశ్వర్లును చైర్మన్ గా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ ఎన్నిక బిజెపి పార్టీ నుంచి మాయ దశరథ పోటీలో ఉండగా వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ దూరంగా ఉండడంతో బిజెపి కౌన్సిలర్ మాయ దాశరథ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపాలిటీ అభివృద్ధి చేయడానికి అనునిత్యం అందరికీ అందుబాటులో ఉంటానని నూతనంగా ఎన్నికైన చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.

# వరంగల్ లోక్ సభ బరిలో ఎర్రోళ్ల శ్రీనివాస్.

- **ప్రభాకర్ విజయం సాధించడంలో కీలక పాత్ర**
- **కెసీఆర్ టికెట్ ఖరారు చేసినట్లు చర్చ**
- **బీఆర్ ఎస్ విద్యార్థి విభాగం తొలి అధ్యక్షుడిగా చరిత్ర**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో;**

ఎర్రోళ్ల శ్రీనివాస్ ...తెలంగాణ సమాజానికి పరిచయం అక్కర్లేని పేరు . దళిత సామాజికవర్గం నుంచి ఎదిగొచ్చిన యువకెరటం . తాజాగా తెలంగాణ రాజకీయ పటంపై ఎర్రోళ్ల శ్రీనివాస్ పేరు హల్ చల్ చేస్తోంది. మరికొన్ని నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు భారత్ రాష్ట్ర సమితి సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా అనేక నియోజకవర్గాలకు అనధికారికంగా అభ్యర్థులను ఖరారు చేస్తోంది.ఈ నేపథ్యంలో తెలంగాణలో అత్యంత కీలకమైన వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎర్రోళ్ల శ్రీనివాస్ పేరు గులాబీ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఖరారు చేసినట్లు రాజకీయవర్గాల్లో వార్తలు గుప్పుమంటున్నాయి. అయితే ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ లో అనేకమంది ఎమ్మెల్యేల గెలుపునకు ఎర్రోళ్ల శ్రీనివాస్ విశేష కృషి చేసినట్లు రాజకీయవర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో భారత్ రాష్ట్ర సమితి తరపున చింతా ప్రభాకర్ విజయం సాధించడంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ కీలక పాత్ర పోషించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు చేసిన కృషిని దృష్టిలో పెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ సెగ్మెంట్ నుంచి ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను బరిలోకి దించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు రాజకీయవర్గాల సమాచారం.

**ఉన్నత చదువులు - తెలంగాణ ప్రత్యేక ఉద్యమం**

ఎర్రోళ్ల శ్రీనివాస్ పేదరికం నుంచి ఎదిగొచ్చిన నేత.1979 మే 05 ఒక పేద దళిత కుటుంబంలో



ఆయన జన్మించారు.బాల్యం నుంచే బాగా చదువుకోవాలన్నది శ్రీనివాస్ కోరిక. అరకొర చదువులు కాదు..అగ్రకులాల్లోని పిల్లలు చదువుకున్నట్లు ఉన్నత చదువులు చదవాలన్న ఆకాంక్ష చిన్నప్పటినుంచే శ్రీనివాస్‌కు ఉండేది. హైస్కూల్ స్థాయి నుంచే పట్టుదలతో చదువుకున్నారు. ప్రతి తరగతిలోనూ మంచి మార్కులతో పాసయ్యారు. కాలేజీ చదువు పూర్తి చేశారు. అయినా ఎర్రోళ్ల శ్రీనివాస్ చదువుల దాహం తీరలేదు. చదువుల తల్లి అయిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరారు. అక్కడే పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. పీజీ పూర్తయ్యాక పీహెచ్.డీ పూర్తి చేశారు. ఒక వైపు చదువు మరో వైపు తెలంగాణ ప్రత్యేక ఉద్యమాన్ని జోడెడ్ల బండిలాగా నడిపారు ఎర్రోళ్ల శ్రీనివాస్. తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని వీరుడిగా ఎర్రోళ్ల శ్రీనివాస్ పేరు తెచ్చుకున్నారు. ఒకవైపు కేసీఆర్ నాయకత్వంలో ఉవ్వెత్తున ఉద్యమం నడుస్తుంటే మరోవైపు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంఘ నాయకుడిగా ఉద్యమానికి అండగా నిలబడ్డారు.విద్యార్థి సంఘ నాయకుడిగా ఒక ప్రత్యేకత సాధించారు. అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి కి అనుబంధంగా ఏర్పాటైన తెలంగాణ విద్యార్థి విభాగం తొలి అధ్యక్షుడు మరెవరో కాదు...మన ఎర్రోళ్ల శ్రీనివాసే. 2003లో ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ టీఆర్ఎస్వీ అధ్యక్షుడిగా శ్రీనివాస్ పనిచేశారు. 2004లో ఎర్రోళ్ల టీఆర్ఎస్వీ సిటీ విభాగానికి నాయకుడయ్యారు. అంతేకాదు జంట నగరాల టీఆర్ఎస్వీ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.ఆ తరువాత 200507 వరకు టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగారు. చివరకు అత్యంత ప్రతిష్టాత్మకమైన టీఆర్ఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడిగా కూడా శ్రీనివాస్ పనిచేశారు.

**కేసీఆర్‌ను ఆకట్టుకున్న ఎర్రోళ్ల నిజాయితీ !**

ఎర్రోళ్ల శ్రీనివాస్ అంటే కమిట్ మెంట్ కు మరోపేరు. ఒకసారి మాట ఇస్తే మడమతిప్పని నైజం ఆయనది. శ్రీనివాస్‌లోని ఈ నిజాయితీయే గులాబీ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావును ఆకట్టుకుంది. 2018 జనవరి నాలుగున తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ తొలి చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ ను అప్పట్లో ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ నియమించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా దళితుల సాధికారతకు ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎనలేని కృషి చేశారు. కరోనా మహమ్మారి యావత్ ప్రపంచాన్ని వణికిస్తున్న సమయంలోనూ తెలంగాణ దళిత సమాజానికి అండగా నిలబడింది తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్. ఒకటనికాదు... తెలంగాణ దళిత సమాజానికి పనికొచ్చే అనేక ముఖ్యమైన పనులు చేపట్టారు ఎర్రోళ్ల శ్రీనివాస్. పాలమూరు జిల్లా రాజాపూర్ మండల దళిత రైతు సంఘటనపై ఎర్రోళ్ల శ్రీనివాస్ నాయకత్వంలోని ఎస్సీ, ఎస్టీ కమిషన్ స్పందించింది. దళిత రైతు సంఘటనపై మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ , ఎస్పీలకు ఫోన్ చేసి వివరాలు ఆయన తెలుసుకున్నారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి పూర్తి వివరాలతో కూడిన నివేదికను తక్షణమే కమిషన్ కార్యాలయానికి పంపవలసిందిగా పాలమూరు జిల్లా యంత్రాగానికి ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అలాగే మిర్యాలగూడలో కులాంతర వివాహం చేసుకున్న ప్రణయ్ హత్య సంఘటనలో బాధితులకు కమిషన్ అండగా నిలిచింది. అలాగే హైదరాబాద్‌లో దాడికి గురైన కులాంతర వివాహ జంటకూ కమిషన్ అండగా నిలిచింది. రామగుండం ప్రేమ హత్య, ఇల్లంతకుంట జంట హత్యలు, హైదరాబాద్‌లోని ఆదర్శ్ నగర్ దళిత మైనర్ బాలిక అనుమానాస్పద మృతి ఘటనలో బాధిత కుటుంబాలను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ పరామర్శించింది. బాధిత కుటుంబాలకు తక్షణ పరిహారం అందచేసింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా సోషల్ వెల్ఫేర్ గురుకుల హాస్టల్స్ ను ఎస్సీ, ఎస్టీ కమిషన్ సందర్శించింది. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ హోదాలో ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆదేశించారు. ఆ తరువాత 2021 డిసెంబర్ 15న తెలంగాణ వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారు. తరచూ ప్రభుత్వ ఆస్పత్రులను సందర్శించారు. అక్కడ మౌలిక వసతులను పరిశీలించారు. అవసరమైన సదుపాయాల కోసం ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఇప్పటికప్పుడు వీటిపై ఫాలో అప్ చేశారు. అంతిమంగా సమాజంలోని పేదలు ధైర్యంగా ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చి వైద్యం చేయించుకునే సానుకూల పరిస్థితిని కల్పించారు. ఏదైనా ఏ బాధ్యత అప్పగించినా నూటికి నూరుపాళ్లు న్యాయం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు ఎర్రోళ్ల శ్రీనివాస్. ఒక పని అప్పగిస్తే అది పూర్తయ్యేదాకా వెనక్కి తిరిగి చూడరంటారని ఆయన మిత్రులు పేర్కొన్నారు



# ప్రాణ రక్షణే పరమావధి

- **మానవసేవయే మాధవసేవ**
- **కేబిఎస్ బ్యాంక్ కొడంగల్ ఆధ్వర్యంలో అంబులెన్స్ పంపిణీ.**

**విశాలభారతి,హైదరాబాద్:**

ఎక్కడ ఎవరికి ఏ ఆపదొచ్చినా ఫోన్ చేసిన క్షణాల్లోనే కుయ్..కుయ్ అంటూ వచ్చే వాహనం 108 అంబులెన్స్. మనిషి ప్రాణాలు కాపాడడంలో ఆ పాత్ర ఎంత ఉందో, అంతకు రెట్టింపు కేబీఎస్ బ్యాంకు వారి చొరవతో కొన ఊపిరితో కొట్టుమిట్టాడే వారికి వైద్య సేవలందిస్తూన్న రథ సారథి. ప్రాణ రక్షణే పరమావధి అప్రమత్తతతో విధులు నిర్వహిస్తూ రోగుల పాలిట ఆపద్బాంధవు అంబులెన్స్ కొడంగల్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో కే బి ఎస్ బ్యాంక్ అంబులెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొడంగల్ (కెబి ఎస్ బ్యాంక్) కృష్ణ బీమా సమృద్ధి లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ హైదరాబాద్ ఎండి దుర్గ ప్రసాద్ సీ జీ ఎం సత్యనారాయణ సి ఎఫ్ ఓ మురళీకృష్ణ కొడంగల్ బ్యాంక్ మేనేజర్ ఆర్ రాజేశ్వర్ రెడ్డి బ్యాంక్ సిబ్బంది. ఆధ్వర్యంలో. సామాజిక ఆరోగ్య కేంద్రం కొడంగల్ వారికి ప్రజల సేవలో భాగంగా అంబులెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెబిఎస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కొడంగల్ బ్రాంచ్ టోటల్ 36 కోట్ల బిజినెస్ నడుపుతున్నామని ప్రజాసేవలో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ ఎంతగానో సహాయపడుతుందని ముందుకు వచ్చి డొనేట్ చేయడం జరిగిందన్నారు.. మా బ్యాంకు సిబ్బందితో విధి నిర్వహణలో భాగంగా కొడంగల్ నియోజకవర్గం లోను అన్ని గ్రామాల్లోనూ డోర్ టు డోర్ సర్వీస్ చేస్తామని అన్నారు

గోల్డ్ లోన్స్, లాకర్స్ ,డిపాజిట్స్, హౌసింగ్ లోన్స్, బిజినెస్ లోన్స్ డైరీ లోన్స్ బిజినెస్ చేస్తున్నాము అని అన్నారు. అనంతరం కెబిఎస్ బ్యాంక్ వారి సిబ్బంది హాస్పిటల్కు వచ్చి అంబులెన్స్ డొనేట్ చేస్తామని అడిగినారు. ప్రజల సేవలో భాగంగా డొనేట్ చేయమని చెప్పడం జరిగింది వెంటనే కెబిఎస్ బ్యాంక్ కార్పొరేట్ సంస్థ వెంటనే వారు ఆలోచించి పంపిణీ చేయడం జరిగింది ప్రతి హాస్పిటల్లోను అంబులెన్స్ అవసరం ఎంతగానో ఉందని అలాగే మేము మా సిబ్బంది తరపున మా హాస్పిటల్కు డొనేట్ చేసినందుకుగాను బ్యాంక్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సూపర్డెంట్ డాక్టర్ చంద్రప్రియ పౌర సమాచార అధికారి డాక్టర్ వీణ సహాయ సమాచార అధికారి డాక్టర్ ఈ శివకుమారి వారి సిబ్బంది అలాగే కృష్ణబీమా సమృద్ధి లోకల్ బ్యాంక్ కార్పొరేట్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గ ప్రసాద్. సీ జీ ఎం సత్యనారాయణ సీ ఎఫ్ ఓ మురళీకృష్ణ. కొడంగల్ బ్రాంచ్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.





# ఇల్లీగల్ కు కేరాఫ్ అడ్రస్ అంకిరెడ్డి పల్లీ

**అక్రమంగా విద్యుత్ కనెక్షన్.**

**విశాలభారతి,కీసర :** ఇల్లీగల్ కు కేరాఫ్ అడ్రస్ అంకిరెడ్డి పల్లీ. గ్రామంలో విచ్చల విడిగా మైనింగ్ మాఫియా,మట్టి త్వకలు,వ్యవసాయ భూమిలో ఫర్మ్ ల్యాండ్స్,అనుమతులు లేకుండానే బోర్ డ్రిలింగ్లు.ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్న అధికారులు.అంకిరెడ్డి పల్లీ గ్రామానికి కుత వేటు దూరంలో కీసర ఆర్డీఓ కార్యాలయం ఉన్న అక్రమార్కులకు భయం లేదు.రోజు కొన్ని వందల లారీలు రోడ్డుపై నుండే అక్రమంగా మట్టి తరలిస్తుంటే రెవెన్యూ మరియు మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. 1984 లో సర్వే నంబర్ 440 లో లే ఔట్ అయిన భూమికి మళ్ళీ పట్ట పస్ బుక్స్ రావడంతో పట్టాదారు మళ్ళీ భూములు అమ్ముకోవడం



జరిగింది. కొందరు ప్రజా ప్రతినిధులు ఈదే అదునుగా చూసుకొని అట్టి లే ఔట్ లోని కొన్ని ప్లాట్లు కొనుగోలు చేసుకొని మళ్ళీ పట్టాదారుకి ఎంతో కొంత డబ్బులు ఇచ్చి భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇటీవల అట్టి భూమిలో రియల్టర్ ఫర్మ్ ల్యాండ్ కోసం చదును చేసి చెట్లు పెట్టారు. పక్కనే ప్రమాదకరంగా ఉన్న క్వారీలో నుండి పైన ఏర్పాటు చేసిన ఫార్మ్ ల్యాండ్ లోని మొక్కలకు అక్రమంగా నీళ్ళు తరలిస్తున్నారు. సదరు రియల్టార్ విద్యుత్ ను కూడా అక్రమంగా ఉపయోగిస్తున్నారు. ఓ పక్క క్వావరి గుంతలో నుండి యాభై ఫీట్లా లోతులో మోటార్ నుండి నీళ్ళు తరలిస్తుండగా అదే క్వారీలో యువకులు ఈత కొడుతున్నారు. క్వారీలో కానీ రోడ్డుపై అరా కిలో మీటర్ కరెంట్ వైర్ నుండి ఎదైన ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు, రెవెన్యూ అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.



# కాంగ్రెస్ కుట్రలు తిప్పికొడదాం

- **కాళేశ్వరంపై కాంగ్రెస్ పచ్చి అబద్ధాలు**
- **మరమ్మతులు చేసి పునరుద్ధరిస్తే సరిపోతుంది**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
- **కాళేశ్వరం పై కరపత్రం విడుదల**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ పన్నుతున్న కుట్రలను తిప్పికొట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వాస్తవ, అవాస్తవాలపై పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ రూపొందించిన కరపత్రాన్ని సిరిసిల్లలో ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... ఎంపీ ఎన్నికల్లో ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కూల్చేందుకు కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లర్లను తొలగించి మరమ్మతులు చేసి ప్రాజెక్ట్‌ను పునరుద్ధరించాల్సిన ప్రభుత్వం అసత్య ఆరోపణలతో బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేసే కుట్ర పన్నుతోందని విమర్శించారు.ప్రపంచంలోనే నంబర్ వన్ ప్రాజెక్ట్‌గా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఏర్పడిన చిన్న చిన్న సాంకేతిక లోపాలను భూతద్దంలో చూపిస్తూ ప్రాజెక్ట్ ప్రతిష్టను కాంగ్రెస్ మంటగలుపుతోందని కేటీఆర్ విమర్శించారు. ఓట్ల కోసం రైతుల నోట్లో మట్టిగొట్టే పనులు మానుకోవాలని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నిజానిజాలను ప్రజలకు వివరించేందుకు మార్చి ఒకటిన ఛలో కాళేశ్వరం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మంథని బీఆర్ఎస్ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు కాళేశ్వరం ప్రాజెక్ట్ పై వాస్తవ, అవాస్తవాలను వివరిస్తూ రూపొందించిన ఈ కరపత్రాన్ని చదివితే పూర్తిగా అవగతమవుతుందని తెలిపారు. పార్టీ శ్రేణులు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ సాగిస్తున్న కుట్రలను ప్రజలకు కూలంకషంగా వివరించి తిప్పికొట్టాలని కోరారు.

# ఇందిరమ్మ రాజ్యంలో గ్యారెంటీలు పక్కా

- **జనం నన్ను గుండెలో పెట్టుకొని చూసుకున్నారు**
- **వారి రుణంతీర్చుకుంటా**
- **ధరణి పేరుతో అనేక అక్రమాలు**
- **వేల ఎకరాలు కబ్జా చేశారు**
- **అంతా కక్కిస్తాం**
- **మంత్రి పొంగులేటి**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

ఇందిరమ్మ రాజ్యంలో మాట ఇస్తే ఎంత కష్టమైయినా ఈ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలు పూర్తిగా అమలు చేశామని చెప్పుకొచ్చారు . మరో రెండు గ్యారెంటీలు నిన్ననెరవేరుస్తుందన్నారు. పదవులు, అధికారం శాశ్వతం కాదని, మీ అందరి దీవెనలతో ఎమ్మెల్యే నయ్యానని, ఈ రోజు ఈ స్థాయిలో ఉండటానికి కారణం ప్రజల భిక్షే నని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి తిరుమలాయపాలెం మండలం మాదిరిపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన 11 నెలల లోనే ఎంపీ అయ్యానని పేర్కొన్నారు. పదవులున్నా.. లేకపోయినా ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారని గుర్తు చేశారు. గడిచిన 80 రోజుల్లో ప్రభుత్వం ఏం చేస్తుందో మీరు చూస్తున్నారని, ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ లో 10 లక్షల పథకం అమలు చేశామన్నారు. తాజాగా రూ. 500 గ్యాస్ రాయితీ, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మాట ఇస్తే ఎంత కష్టమైయినా ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ప్రజాపాలన లో ఇచ్చిన దరఖాస్తు లో తప్పులు ఉంటే మళ్లీ అప్లై చేసుకోవచ్చని చెప్పారు. రూ.500లకే రాయితీ గ్యాస్ అర్హులందరికీ ఇస్తామన్నారు.

ధరణి పేరుతో గత ప్రభుత్వం వేలాది ఎకరాల కబ్జా



చేసిందని, గత ప్రభుత్వం లో ధరణి లో ఇచ్చిన అప్లికేషన్ లు వెనక్కి పంపించామన్నారు. ధరణి లో వచ్చిన రెండు లక్షల నలబై ఐదు వేల అప్లికేషన్ లను పరిష్కరిస్తామని చెప్పారు. లబ్ధిదారులకు త్వరలోనే తెల్ల రేషన్ కార్డులను ఇస్తామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని చెప్పి వంద ల్లో మాత్రమే పంపిణీ చేశారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పారు. మహిళలకు త్వరలోనే రూ.2500 ఇస్తామన్నారు. గత ప్రభుత్వం రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసిందని, గత పాలకులు ప్రాజెక్టు లను చిత్త శుద్ధి తో కట్టినట్లు చెబుతుందని, కానీ చేసిన తప్పులు ఒప్పుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. గత ప్రభుత్వం లో ప్రజలకు జరిగిన నష్టాన్ని సరిదిద్దే పనిలో ఉన్నామని పేర్కొన్నారు. కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.

**లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.. అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురంలో రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గిరిజన మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులకు రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం తిరుమలాయపాలెం మండలంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో భాగంగా 30 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలంలో 87 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామంలో రూ. 2.65 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 59వ డివిజన్ దానవాయిగూడెం లో రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్, సైడ్ డ్రెయిన్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం జీవో 58 ద్వారా క్రమబద్ధీకరణ అయిన గృహాలకు ఇంటి నెంబర్ పత్రాలు అందజేశారు.

# డీఎస్సీ 2023 నోటిఫికేషన్ రద్దు

- **త్వరలో కొత్తది విడుదల**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో గత ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ2023 నోటిఫికేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. 5089 టీచర్ పోస్టుల భర్తీకి సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ పాఠశాల విద్యాశాఖ ఈ మేరకు ఫిబ్రవరి 28న అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మరిన్ని పోస్టులతో త్వరలోనే కొత్త నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారు.. మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని విద్యాశాఖ స్పష్టం చేసింది. ఒకట్రెండు రోజుల్లో నేదాదాపు 11వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ జారీ చేయనున్న నేపథ్యంలో 2023లో ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తాజాగా ఆదేశాలు జారీ చేశారు.

తెలంగాణలోని ప్రభుత్వ బడుల్లో 5089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం సెప్టెంబరు 7న నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అభ్యర్థుల నుంచి సెప్టెంబరు 20 నుంచి అక్టోబరు 28 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం ఖాళీల్లో ఎస్‌జీటీ 2,575 పోస్టులు; స్కూల్ అసిస్టెంట్ 1,739 పోస్టులు, లాంగ్వేజ్ పండిట్ 611 పోస్టులు, పీఈటీ 164 పోస్టులు ఉన్నాయి. పరీక్షలకు సంబంధించిన షెడ్యూలు ప్రకారం.. నవంబరు 20 నుంచి 30 వరకు టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ) పరీక్ష నిర్వహించాల్సి ఉండగా.. నవంబర్ 30న ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో డీఎస్సీ పరీక్షలను వాయిదా వేశారు. కొత్త తేదీలను త్వరలోనే ప్రకటించనున్నట్టు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ చెప్పినప్పటికీ.. ఆ తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడటం, త్వరలోనే మరికొన్ని పోస్టులను కలిపి మెగా డీఎస్సీకి ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో పాత నోటిఫికేషన్‌ను రద్దు చేశారు.



## ఆపత్కాలంలో అమూల్యమైన సేవలందిస్తాం

**ఆర్ఎంపి వైద్యుడు కట్ల శ్రీనివాస్**

**మందమర్రి టౌన్, విశాల భారతి:**ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు అమూల్యమైన వైద్య సేవలు అందించటమే తమ కర్తవ్యమని ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ మందమర్రి పట్టణ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆర్ఎంపీలుగా అహర్నిశలు కృషి చేస్తూ పట్టణ ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కార్యవర్గ సమావేశం నిర్వహించి వైద్యుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నామని కమిటీ వివరాలను వెల్లడించారు. అధ్యక్షులుగా కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గాజుల శంకర్, కోశాధికారిగా ఏ లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు గోనె గోవర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చింతల పోశం, బి జనార్ధన్, ఎ సాంబమూర్తి, ప్రచార కార్యదర్శులుగా నాగిరెడ్డి, వెంకటేష్, మతిన్ ఖాన్, సంయుక్త కార్యదర్శులు కొక్కుల రమేష్, గోనే సత్యం, చక్రపాణి, కమిటీ సభ్యులుగా ఆరే రాజేశం, ఆంజనేయులు, పుల్లా రమేష్, ఐలేను రాజు, గంధం శ్రీనివాస్, జే రవి, తిరుపతి నూతన కమిటీలో ఎన్నికయ్యారని తెలిపారు.

## ప్రశ్నల వల్లే ఈ సమాజం ఇంతగా పురోగమించింది



**మంచిర్యాల్ విశాల భారతి:**ఇలా ఎందుకు జరిగింది? అలా ఎందుకు జరగకూడదు?ఇలాగే ఎందుకు జరగాలి? వీటన్నిటికీ కారణం ఏమిటి? ఏయే కారాణాల వల్ల ఈ ఈ మార్పులు జరుగుతాయి? ఇత్యాది ప్రశ్నల పరంపర వల్లే ఈ సమాజం ఇంతగా పురోగమించింది. వైజ్ఞానిక రంగంలో ఇంతటి ప్రగతి సాధించింది .అసలు ప్రశ్నే లేకపోతే. ప్రశ్నించటాన్ని నివారిస్తే నియంత్రిస్తే ? నిషేధిస్తే సమాజం ముందుకు వెళ్ళదు. ఎక్కడి గొంగళి అక్కడే ఉంటుంది. ప్రశ్నకు సమాధానం చెప్పలేనప్పుడే మనంనోర్మూయ్ అంటాం. అప్పుడు మనం మూయమన్నది ఒక్క నోరునే కాదు.. ఒక స్వచ్ఛమైన, సార్వజనీనమైన వికాసాన్ని కూడా. మన దేశానికి వైజ్ఞానిక రంగంలో మొట్టమొదటి నోబెల్ బహుమతి సాధించిన ప్రఖ్యాత సైంటిస్టు సీవీ రామన్ తన రామన్ ఎఫెక్టు సిద్ధాంతాన్ని ఆవిష్కరించింది ఫిబ్రవరి 28 న. అందుకు గౌరవ సూచకంగాను జాతీయ సైన్సు దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని యువ సంఘటన ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమంలో యువ సంఘటన ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు మొహమ్మద్ అక్రమ్ షేక్ పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో రిజర్వ్‌డ్ స్థానాల్లో కొత్త కిరికిరి!



**మంచిర్యాల, విశాల భారతి:** బీజేపీలో రిజర్వ్‌డ్ స్థానాల్లో కొత్త కిరికిరి మొదలైంది. ఆ లోక్ సభ స్థానాల్లో దాదాపుగా బయటి నేతలకే ప్రయారిటీ ఇస్తున్నారనే ప్రచారం జరుగుతుండటంతో స్థానిక నేతలు, ఎంపీ టికెట్ ఆశావహులు ఆందోళన చెందుతున్నారు. కష్టం ఒకరిదైతే.. ఫలితం ఇంకొకరికి దక్కుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గతంలోనూ ఇలాగే..**

అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ సొంత పార్టీ నేతలను కాదని పలువురు పారాచూట్ నేతలకు కాషాయ పార్టీ అవకాశం కల్పించింది. దీనిపై రాష్ట్ర కార్యాలయం వద్ద ఆందోళనలు, ధర్నాలు సైతం జరిగాయి. అయినా పార్టీ బయటి వ్యక్తులకే ప్రయారిటీ ఇస్తుండటంపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగర్ కర్నూల్ నుంచి పోటీ చేసేందుకు పార్టీ ప్రధాన కార్యదర్శి బంగారు శృతి ఆసక్తి చూపుతున్నారు. కానీ, బీజేపీ మాత్రం ఆ స్థానాన్ని బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ రాములు, ఆయన తనయుడిని చేర్చుకుని ఇద్దరిలో ఒకరికి టికెట్ ఇవ్వాలని ప్లాన్ చేస్తోంది. ఇక వరంగల్ స్థానం నుంచి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కృష్ణ ప్రసాద్ ఆసక్తి చూపుతున్నారు. అయితే, ఆ స్థానంలోనూ బీఆర్ఎస్ నేత అరూరి రమేశ్‌ను చేర్చుకుని టికెట్ ఇవ్వాలని, ఆయన చేరకుంటే అప్పుడు కృష్ణ ప్రసాద్‌కు ఇవ్వాలని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. కాగా, వరంగల్ స్థానాన్ని విజయరామారావు కూడా ఆశించారు. కానీ, ఆయనకు టికెట్ ఇవ్వడం కుదరదని పార్టీ నుంచి ఇప్పటికే సంకేతాలు వెళ్లినట్లు తెలుస్తోంది. ఇక పెద్దపల్లి స్థానం నుంచి కొయ్యల ఎ మాజీ ప్రయత్నాలు మొదలుపెట్టారు. మహబూబాబాద్ స్థానాన్ని హుస్సేన్ నాయక్ ఆశిస్తుండగా పార్టీ మాత్రం బీఆర్ఎస్ నేతను చేర్చుకుని ఆయనకు ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఆదిలాబాద్ టికెట్‌ను సిట్టింగ్ ఎంపీ సోయం బాపూరావు ఆశిస్తుండగా ఆయనకు ఇవ్వబోరనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఆ స్థానంలో మాజీ మంత్రి నగేశ్‌కు చాన్స్ ఇవ్వనున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో స్థానిక నేతలు అసంతృప్తితో, ఆగ్రహంతో ఉన్నారు. మరి వారి అసంతృప్తిని, ఆగ్రహ జ్వాలలను బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఎలా కంట్రోల్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.



## రాష్ట్రస్థాయిలో ఇర్విన్ విద్యార్థుల ప్రభంజనం

**మాడుగుల, విశాల భారతి:** ఈనెల 28వ తేదీ జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థులతో ఈనెల 26,27, 28 తేదీలలో రాష్ట్రపతి నిలయం బొల్లారం, హైదరాబాదు వారు జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నుండి మాడుగుల మండలం జెడ్పిహెచ్ఎస్ ఇర్విన్ విద్యార్థులు 6 గురు.. 9వ తరగతి నుండి ఆర్.అశ్విని, కే. వైష్ణవి, పి.స్పందన, ఏం సౌమ్య,ఎ.స్నో హిత్,యస్. నచకేత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల తో పోటీపడి మూడవ బహుమతి గెలుపొందారు. రాష్ట్రస్థాయి సైన్స్ ప్రదర్శనలో PEST CONTROL BY BEE VECTORS (తేనెటీగ వెక్టార్స్ ద్వారా తెగులు నియంత్రణ ) అనే ప్రాజెక్టును పి.స్పందన,ఎస్.నచ్కేత్ రెడ్డి ల ప్రదర్శన సందర్శకుల అభినందనలు పొంది రాష్ట్రస్థాయి ఐదవ స్థానంలో నిలిచినారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి అధికారులు, శాస్త్రవేత్తల ద్వారా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.పర్వతాలు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## మొక్కలకు రక్షణగా నిలిచిన సీఐ వెంకటయ్య.



**విశాలభారతి,కీసర :** కీసర పోలీస్ స్టేషన్లో ఉన్న మొక్కలకు బుధవారం సాయంత్రం కీసర సిఐ వెంకటయ్య మంచి నీళ్ళు పట్టారు.ఒక్క పక్క ప్రజా రక్షణతో పాటు మొక్కలకు కూడా రక్షణగా సిఐ వెంకటయ్య నిలిచారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన పలువురు మొక్కలకు నీళ్ళు పడుతున్న సి ఐ నీ చూసిన పలువురు ప్రశంసించారు.







# మూడోసారి మోడీని ప్రధాని చేయడమే లక్ష్యం..

**పీవీ స్వగ్రామం వంగరలో బండి సంజయ్**

**భీమదేవరపల్లి, విశాల భారతి:**నరేంద్రమోడీని మూడవ సారిప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా తను ప్రజాహిత యాత్రను చేపట్టానని బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. యాత్ర మూడవరోజు భీమదేవరపల్లి మండలంలో బుధవారం కొనసాగింది. మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణకుంభంతో ఆలయ కార్యనిర్వహణ అధికారి కిషన్ రావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నరేంద్ర మోడీని తిరిగి దేశ ప్రధానిగా గెలిపించాలని, మోడీ చేసిన అభివృద్ధిని, ఇచ్చిన హామీలను గ్రామ గ్రామాన, గడప గడపకు తెలియజేస్తు అటు దేశానికి, ఇటు రాష్ట్రానికి మోడీ చేసిన పనులను వివరిస్తూ, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా తాను చేసిన పనులను అందరికీ చెబుతూ ప్రజాహిత యాత్రను ప్రాంభించామని ఆయన పేర్కొన్నారు.

**పీవీని మోసం చేసింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే:**

పీవీ, అంబేద్కర్ ను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవమానించాయని, ఆ రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. పీవీ నర్సింహారావుకు బీజేపీ ప్రభుత్వం భారతరత్న ప్రకటించినా కనీసం సంతోషం కూడా వ్యక్తం చేయని పార్టీ కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. అలాగే కేసీఆర్ అందరినీ వాడుకుని వదిలేసే రకం అని బండి విమర్శలు గుప్పించారు. ఎన్నికలప్పుడే పీవీ గుర్తుకొస్తారని, ఎన్నికలైపోగానే మర్చిపోతారని ఎద్దేవా చేశారు.

**కాన్వాయ్ పై కోడిగుడ్లు విసిరిన కాంగ్రెస్ నాయకులు:**

వంగర గ్రామంలో యాత్ర కొనసాగుతున్న సందర్భంలో కాంగ్రెస్ కార్యకర్తలు బండి సంజయ్ కాన్వాయ్ పై కోడిగుడ్లతో దాడి చేశారు. వెంటనే బీజేపీ కార్యకర్తలు అప్రమత్తం కావడంతో కాంగ్రెస్ కార్యకర్తలు పరారీ అయ్యారు. ఈ దాడిపై బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ యాత్రలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బొడిగె శోభ, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలి



**విశాల భారతి,కీసర :** కీసర గుట్టలో మహా శివరాత్రి పర్వదినం సదర్భంగా ప్రతి ఏడు ఐదు రోజులు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు.ఇటీవల కీసర గుట్ట జాతరకు సంబంధించి మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కీసర గుట్ట చైర్మన్ తటాకం నాగ లింగం శర్మ జిల్లా యంత్రాంగంతో కలిసి బ్రహ్మోత్స్వల పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు కీసర గుట్టలో మరో ఏడు రోజుల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటి వరకు స్థానిక ప్రజా ప్రతనిధులకు ఎలాంటి సమాచారం లేదు.ఈ సంధర్భంగా బుధవారం మీడియా సమావేశంలో మేడ్చల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్ మాట్లాడుతూ గతంలో జాతరకు ముందు ప్రజా ప్రతినిధులతో కలిసి కీసర గుట్టలో కో ఆర్డినేషన్ మీటింగ్ ఉంటుంది కానీ ఇప్పటి వరకు ఎలాంటి సమావేశం కూడా ఏర్పాటు చేయని జిల్లా యంత్రాంగం జిల్లా అధికారులు.గతంలో అధికారంలో ఏ ప్రభుత్వాలు ఉన్న కీసర గుట్టకు వచ్చే ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రతినిధులతో కలిపి పలు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.కానీ మన జిల్లాలో జరిగే అతి పెద్ద కీసర గుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు అధికారులు ప్రజా ప్రతినిధుల సమన్వయ లోపం ఉందని అన్నారు.అదే విధంగా ప్రతి ఏటా కీసర గుట్ట క్రీడా మైదానంలో జిల్లాలోని పలు పాటశాల విద్యార్థులతో కలిసి స్పోర్ట్స్ నిర్వహిస్తారు.ఈ సారి స్పోర్ట్స్ కూడా నిర్వహించడం లేదని విచారం వ్యక్తం చేశారు.ఇప్పటికీ అయిన కీసర గుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల కో ఆర్డినేషన్ మీటింగ్ పెట్టీ ప్రజా ప్రతినిధులతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా అధికార యంత్రాంగంను కోరారు.



## మంత్రి పొన్నం దిష్టిబొమ్మ దహనం

**భీమదేవరపల్లి, విశాల భారతి:**మండలంలోని పీవీ స్వగ్రామమైన వంగరలో ప్రజాహిత యాత్రలో బండి సంజయ్ కాన్వాయ్ పై కోడిగుడ్లు దాడికి నిరసనగా ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద బిజెపి శ్రేణులు బుధవారం బిజెపి మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాహిత యాత్రలో ఎంపీ బండి సంజయ్ కి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక భయంతోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మంత్రి పొన్నం ప్రభాకర్ దాడులు చేయిస్తున్నారని బిజెపి నాయకులు ఆరోపించారు. ఆరు గ్యారంటీలలో ఒక్క గ్యారంటీ అమలు కాకపోయినా రాబోయే రోజుల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను అడ్డుకోవడం ఖాయమని హెచ్చరించారు. దాడికి కాంగ్రెస్ శ్రేణుల కారణమని ఆరోపిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.



## సన్ షైన్ స్కూల్లో నేషనల్ సైన్స్ డే



**ధర్పల్లి, విశాల భారతి:**ధర్పల్లి మండలంలోని సన్ సైన్ స్కూల్ ధర్పల్లిలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని( నేషనల్ సైన్స్ డే) పురస్కరించుకొని, విద్యార్థిని విద్యార్థులు వారి ప్రతిభకు తగినట్లుగా వివిధ విజ్ఞాన ప్రదర్శనలు చేసారు. ఇందులో భాగంగా మానవుని నిర్మాణం దాని పనిచేయు వ్యవస్థ, సోలార్ సిస్టం, శాటిలైట్ అండ్ ప్లానెట్స్, మొదలగు సైన్స్ విజ్ఞానంతో పాటు తెలుగు ఇంగ్లీష్ హిందీ సబ్జెక్టుల వారిగా వారి వారి కళా నైపుణ్యాలను కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంజపురం మహేందర్, ప్రధానోపాధ్యాయురాలు ఐటి శిరీష, గంగరాజుల సుమలత, దివ్య, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



## ప్రపంచ టైలర్ దినోత్సవ వేడుకలు

**మందమర్రి టౌన్, విశాల భారతి:**ప్రపంచ టైలర్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి మార్కెట్ పట్టణ కమిటీ, మేర కుల సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ లోని హనుమాన్ ఆలయంలో టైలర్స్ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ తమ్మిశెట్టి విజయ్ కుమార్, మంద తిరుమల్ రెడ్డి, గంప ఆంజనేయులు, గుడ్ల శ్రీను పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేరు సంఘం అధ్యక్షుడు రాయబారపు వెంకన్న మాట్లాడుతూ ఎంత డబ్బు పెట్టి గుడ్డ కొన్న అది అందమైన దుస్తులుగా కుట్టేది ఒక టైలర్ మాత్రమేనని, ఎంతోమంది నిరుద్యోగులకు గృహిణులకు చేయూతనిచ్చే అద్భుతమైన వృత్తి టైలర్ వృత్తి అని, టైలర్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా భావిస్తున్నానని అన్నారు. గౌరవ అధ్యక్షుడు రాయబారపు జనార్దన్ మాట్లాడుతూ బట్టను అందంగా మలిచి ప్రతి ఒక్కరి అందాన్ని పెంచి ఆత్మ గౌరవాన్ని కాపాడి, ప్రతి ఒక్కరినీ అందంగా మలిచేవాడే టైలర్ అని అలాంటి దర్జి జీవితానికి నేడు భద్రత కరువైందని అన్నారు. ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ ఏళ్లతరబడి టైలరింగ్ నే నమ్ముకుని జీవనం సాగిస్తున్న తరుణంలో మారిన ఫ్యాషన్ దుస్తుల ప్రపంచంలో దర్జీలకు దర్జా లేదని, మార్కెట్ లోకి రెడీమెడ్ బట్టలు విస్తరించడంతో టైలరింగ్ కు గిరాకీ తగ్గడంతో మేరు కులస్థుల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రవీందర్, అకౌంటనెట్ మామిడిశెట్టి సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు గట్ల సారంగపాణి మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**శంకర్‌పల్లి,విశాలభారతి:** శంకర్‌పల్లి మండల కేంద్రంలో టైలర్స్ డే వేడుకలను అధ్యక్షుడు శీలంకోటి శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 28న ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా ట్రైలర్స్ డే ను జరుపుకుంటారని అన్నారు. టైలరింగ్ చేస్తూ సమాజంలో ఆత్మ గౌరవంతో మన కాళ్లపై మనం నిలబడాలన్నారు. కుటుంబ పోషణలో మనవంతుగా చేయూతనందిస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న టైలరింగ్ చేసే ప్రతి ఒకరు వృత్తి పరంగా మరింత అభివృద్ధి చెందే విదంగా ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. మండల, మున్సిపల్ టైలరింగ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు జగన్, శివకుమార్, సతీష్, దేవరాజ్ ఉన్నారు.



## వైజ్ఞానిక ప్రదర్శన తో సామాజిక స్పృహ పెరుగుతుంది.

- **టెక్నో స్కూల్స్ బోధనలు ప్రశంసనీయం**
- **ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్**



**కూకట్ పల్లి, విశాలభారతి:**విద్యార్థుల్లో నెలకొన్న సామాజిక స్పృహను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్ అన్నారు. బుధవారం సత్యం టెక్నో స్కూల్ లో సైన్స్ ఫెయిర్ 2024 (వైజ్ఞానిక ప్రదర్శన) ను విద్య వెంకట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ లలో పలు వైజ్ఞానిక ప్రదర్శనలు సత్యం టెక్నో స్కూల్ చైర్మన్ గుజ్జు సత్యం తోపాటు తిలకించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల్లో సామాజిక స్పృహను పెంపొందించాలంటే సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నాని అన్నారు. విద్యా రంగంలో పోటీ కారణంగా కేవలం బట్టి చదువులకే పరిమితం కాకుండా సృజనాత్మకతను పెంపొందించే విధంగా పాఠాలు బోధిస్తే వారు భావి భారత పౌరులుగా తీర్చిదిద్ద గల శక్తి అధ్యాపక వర్గానికి ఉంటుందన్నారు. చిరుప్రాయంలోనే పిల్లలు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివే బోధనా రంగ వ్యవస్థ ఏర్పడాలన్నారు. తద్వారా పిల్లల చదువు సంస్కారం, సభ్యతతో ముందుకు సాగితే భావితరాలకు ఆదర్శ పౌరులు కాగలరని అన్నారు. సత్యం టెక్నో స్కూల్ చైర్మన్ గుజ్జు సత్యం మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు ఆదర్శనీయమైన బోధనతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్రమశిక్షణ గల నైపుణ్యత అధ్యాపక వర్గంతో బోధనలు చేస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలల్లో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించడానికి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యక్షంగా పనితీరును అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవింద టెక్నో స్కూల్స్ డైరెక్టర్ అరవింద్ బాబు, ప్రిన్సిపాల్ వెంకటేశం, కరస్పాండెంట్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో విజయ్ సంకల్ప యాత్ర

- 12 ఎంపీ స్థానాలు గెలుస్తామని ధీమా
- రామకృష్ణ.

**విశాలభారతి, కంటోన్మెంట్ సికింద్రాబాద్:** భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ ఎన్నికల కోసం కసరత్తు చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజిక వర్గాల్లో పర్యటించి ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు యత్నాలు చేస్తుంది.కాగా ఆయా నియోజిక వర్గాల్లో నేతలు పర్యటిస్తు ప్రజలను చైతన్యం చేస్తున్నారు. తాజాగా కంటోన్మెంట్ నియోజికవర్గం లో బీజేపీ నేత ఖుష్బు ప్రర్యటిస్తారని కంటోన్మెంట్ నేత రామ కృష్ణ తెలిపారు. కాగా ఉదయం నుండు మధ్యాహ్నం వరకు ప్రజలమధ్య ఉంటి దేశానికి ప్రధాని మోడి చేసిన సేవలను వివరించనున్నారు. అనంతరం జీవీఆర్ గార్డెన్ లో సభను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికి బీజేపీ నేతల తోపాటు నియోజికవర్గ నేతలు, హైదరాబాద్ జిల్లా నేతలు, రాష్ట్ర స్థాయి నేతలు భారీగాల తరలిరాను న్నారి స్పష్టం చేశారు..





# ఢిల్లీలో చోరి మెట్రోనగరాల్లో అమ్మకాలు.

- జల్సా కోసం కార్ల చోరీ.
  వారు కన్నేస్తే దోచుకుపోతారు..
- 3.5 కోట్ల విలువైన 12 కార్లు స్వాధీనం.

**హైదరాబాద్, విశాలభారతి:**
ఆనందం కోసం విచ్చలవిడితనం కోసం కొద్ది మంది పెడదారి పడుతున్నారు. కోట్ల రూపాయల విలువ చేసే కార్లను దొంగిలిచి ఆన్ లైన్ లో తక్కువ ధరకు అమ్ము తున్నారు. హైదరాబాద్ బహదూర్పురా X రోడ్స్‌లో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు, ఇంతలో నంబర్ ప్లేట్ లేని కారు ఒకటి రయ్యిమంటు దూసుకుపోయి పారిపోయే ప్రయత్నం చేశారు. ఇంతలో పోలీసులు అప్రమత్తమై సదరు కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. కార్ లో మొత్తం ముగ్గురు వ్యక్తులు ఉన్నారని పోలీసులు గుర్తించారు.. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా డ్రైవర్ A6 లవణ్ కుమార్,తన స్నేహితులు A1 కార్తీక్, A2 తో కలిసి ఉన్నట్లు తెలిపారు. షేక్ అబ్దుల్లా, A3 Mohd. ఫిరోజ్, A4 షేక్ షాహిద్ అలీ, A5 గాంధీ శివ కుమార్ మరియు A7 మొహమ్మద్. ఓఎల్ఎక్స్‌లో ఫోర్ వీలర్ వాహనాలను కొనుగోలు చేసేందుకు తౌసీఫ్ వెతుకుతున్నారు, ఇంతలో సోను (ఏ8) సైఫ్ అలీఖాన్ (ఏ9) ఆర్/ఓ మదనపల్లి, సయీద్ (ఏ10) ఆర్/ఓ బెంగళూరు ఏ1కార్తీక్‌కి ఫోన్ చేసి నాలుగు చక్రాల వాహనం దొంగిలిస్తున్నట్లు సమాచారం అందించారు. వాహనాలు మరియు వాటిని అతి తక్కువ బహుమతికి విక్రయించడానికి ఆఫర్ చేసింది. A1 కార్తీక్ మరియు A6 లవణ్ కుమార్ మరియు ఇతర నిందితులు దొంగిలించబడిన నాలుగు చక్రాల వాహనాలను వారి నుండి తక్కువ బహుమతికి కొనుగోలు చేయడానికి ఒక ప్రణాళికను రూపొందించారు మరియు వాటిని అవసరమైన వినియోగదారులకు ఎక్కువ బహుమతికి విక్రయించాలని నిర్ణయించుకున్నారు. అంతకుముందు 20022024న, CCS, పోలీసులు A1, A2, A3, A4, A5 & A7లను పట్టుకుని జ్యుడీషియల్ కస్టడీకి తీసుకున్నారు.

**చోరీముఠా, అమ్మే ముఠా..**

నిందితులు ఏ1 నుంచి ఏ7 వరకు ముఠాగా ఏర్పడి, దొంగిలించిన నాలుగు చక్రాల వాహనాలను అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి లాభాలు పొందేందుకు పథకం పన్నారు. వారి ప్లాన్ ప్రకారం, A1 నుండి A7 వరకు, OLX ద్వారా A8 నుండి A10 వరకు చేరుకుంది మరియు ఢిల్లీలో దొంగిలించబడిన నాలుగు చక్రాల వాహనాలను కొనుగోలు చేసింది. స్పెషల్ జోనల్ క్రైమ్ టీమ్, సిసిఎస్, సిబ్బంది శ్రీ డి.బిక్షపతి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్ఐలు శ్రీ. రవి కుమార్, శ్రీ. నాగుర్ మీరా, హెచ్‌సిలు ఎండీ జియా, శ్రీశైలం, పిసిలు రవి, విక్రమ్, ఇమ్రాన్, టిఎన్ నరేష్ బాబు, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, రఘు, మజర్, ఫసి, షాబాజ్, శ్రీను ఆధ్వర్యంలో పై నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నాలు చేశారు. G. వెంకటేశ్వర రెడ్డి, ACP, EOW టీమ్ XI, CCS, హైదరాబాద్ కేసను చేధించారు. పోలీస్ ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు..



## త్వరతిగతిన నాళాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి.

**సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలు.**

**కూకట్ పల్లి, విశాలభారతి:** కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,రెవిన్యూ మరియు వాటర్ వర్క్స్ ,జిహెచ్ఎంసి అధికారులతో బుదవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా మైసమ్మ చెరువు, కాముని చెరువు అభివృద్ధి పనులపై చర్చించి వీటి గుండా వెళ్ళే నాళాలు ఎట్టి పరిస్థితుల్లో వర్షాకాలం వచ్చే సమయానికి పూర్తి కావాలని సూచించారు. లేనియెడల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. అలాగే అల్లాపూర్ డివిజన్ లోని శబ్దార్నగర్ ,రాజీవ్ గాంధీ నగర్ నాలా అభివృద్ధి కొరకు ఈ సమావేశంలో చర్చించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉన్న ఎడల తెలియపరచాలని అన్నారు. అలాగే రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్య కూడా రాకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సభియా గౌసుద్దిన్, ఎమ్మార్వో స్వామి, డి ఈ ఆనంద్, ఇరిగేషన్ ఎఇ లక్ష్మి నారాయణ, అధికారులు పాల్గొన్నారు.



## వాలంటీర్లకు వందన కార్యక్రమం

**పాల్గొన్న గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి**

**భద్రాచలం, విశాలభారతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాలంటీర్లకు ఘనంగ వందనం అనే కార్యక్రమం చేపట్టింది అందులో భాగంగా ఎటపాక మండలం తోటపల్లి లో ఎమ్మెల్సీ అనంత బాబు ఎమ్మెల్యే ధన లక్ష్మి పాల్గొని వాలంటీర్లకు సేవా వజ్ర, సేవరత్న, సేవా మిత్రా వీటికి ఎంపికైన వారందరినీ కూడా సర్టిఫికెట్లతోపాటు ఘనంగా సాలువాలతో సత్కరించడం జరిగింది. గుండాల సచివాలయ పరిధిలో చెన్నారావు అనే వాలంటీర్ సేవారత్నకు ఎంపిక కాగా, 27 మంది సేవా మిత్రాకు ఎంపికైనారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల సర్పంచ్ గుండి సీతా లక్ష్మి, ఉప సర్పంచ్ తోట శశికుమార్, ఎర్రగోల నరసింహారావు, ముత్తి బోయిన రాము, మరియు వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి.

- బోడుప్పల్ హైస్కూల్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్.

**బోడుప్పల్ ,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా విదార్థులు తమ సృజనకు పదనుపెట్టి , నేటి సమజంలో తమ గుర్తింపు సాదించే విదంగా ప్రతిభ ఉండాలన్నారు. విజ్ఞానశాస్త్ర పరంగా మోడల్స్ రూపంలో ప్రదర్శించారు. అనంతరం ఉపాద్యాయులు మాట్లాడుతూ చిన్ననాటి నుండే సైన్స్ ను ఎగ్జిబిషన్ లను సందర్శించాలని దాని వలన మనలోని పరిపక్వత మెరుగుపడుతుందన్నారు. ఈ ప్రదర్శనలో పాఠశాల ప్రధానోపాద్యాయులు పెద్ది దామోదర్, విజ్ఞానశాస్త్ర ఉపాద్యాయులు శ్రీరాంప్రసాద్, వెంకటేశ్,వనజ,శ్రీదేవి,భాగ్యలక్ష్మి,అశోక్,మదుమోహన్,యాదయ్య,సరస్వతి,విద్యాసాగర్,శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి వైస్ ఎంపీపీ గా బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి



**శంకర్‌పల్లి,విశాలభారతి:** శంకర్‌పల్లి మండల నూతన వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో మొత్తం 13 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా.. వైస్ ఎంపీపీ, టంగుటూరి ఎంపిటిసి ఇద్దరు మరణించగా, 11మంది ఎంపిటిసి లు ప్రస్తుతం ఉన్నారు. ఎన్నికకు తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. కొత్తపల్లి, కొండకల్ ఎంపిటిసి సభ్యులు ఇద్దరు హాజరు కాలేదు. మహాలింగాపురం ఎంపీటీసీ యాదగిరి వైస్ ఎంపీపీగా ప్రొద్దుటూరు గ్రామ ఎంపీటీసీ ప్రవళిక వెంకట్ రెడ్డిని ప్రతిపాదించారు. పర్వేద ఎంపీటీసీ వెంకట్ రెడ్డి వైస్ ఎంపీపీ గా ప్రవళికను బలపరిచారు. చేవెళ్ల డిఎల్ పిఓ సతీష్ చేతుల మీదుగా వైస్ ఎంపీపీ ప్రవళిక వెంకట్ రెడ్డి నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే యాదయ్య, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఎంపీపీ ప్రవళికను జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ ప్రవళిక వెంకట్ రెడ్డికి మండల, మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యుడు, ఎండిఓ వెంకయ్య గౌడ్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం పై మంత్రి ఉత్తమ్ దిగ్భ్రాంతి

- మరణించిన కుటుంబాలను ఆదుకుంటాం
- క్షేతగ్రాతులకు మెరుగైన వైద్యం అందించండి



**సూర్యాపేట, విశాలభారతి:** మోతె మండలం జాతీయ రహదారిపై ప్రమాద ఘటన పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ జిల్లా కలెక్టర్ యస్. వెంకట రావు, ఎస్పీ రాహుల్ హెగ్డే లను ఆదేశించారు. మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.



## గిరిజనులు కాంగ్రెస్ ఒకటే కుటుంబం

- హస్తం విజయంలో బంజారుల పాత్ర కీలకం
- సేవాలాల్ యుగపురుషుడు
- కాంగ్రెస్ తోనే బలహీన వర్గాలకు అభ్యున్నతి
- రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**మరిపెడ, విశాలభారతి :** కాంగ్రెస్ పార్టీకి బంజారులకు అవినాభావ సంబంధం ఉందని, కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ బంజారులను ఎస్టీలోకి చేర్చి వారి అభ్యున్నతికి మార్గం వేశారని రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ 285వ జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అత్యంత వైభవంగా జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఆధ్వర్యంలో జరిగిన భోగ్ బండార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. తొలుత ఆయనకు అతిథి గృహం వద్ద ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలుకగా ర్యాలీగా కార్యక్రమ స్థలివద్దకు తరలి వచ్చారు. అనంతరం గిరిజన పుజారుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరంమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తేదీని రాష్ట్ర సెలవుగా ప్రకటించుకున్నామని, ప్రజల దీవెనలతో ఎమ్మెల్యేగా రాంచంద్రునాయక్ గెలవటం జరిగిందన్నారు. సేవాలాల్ అనే వ్యక్తి మనుషుల్లో పుట్టిన యుగపురుషుడన్నారు. కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, రాష్ట్ర ఆదివాసి నాయకుడు, బెల్లయ్య నాయక్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దిన్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ గురుకుల సెక్రటరీ జన్మదిన వేడుకలు

**అమరవరపు ప్రేమ్ కుమార్**



**గరిడేపల్లి, విశాలభారతి:** అంబేద్కర్ యువజన .సంగం అధ్వర్యంలో హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది సామాన్య స్థాయి నుండి ఉన్నత శిఖరం వరకు ఎదిగి మహానీయులను ఆదర్శంగా తీసుకొని మనం ఎదిగి ఇతరులను ఎదిగించాలని స్పూర్తితో ఎందరో విద్యార్థులను ఉన్నత విద్యార్థులు గా తీర్చిదిద్దుతూ వారి కుటుంబాల్లో చీకట్లను తొలగించి విజ్ఞాన జ్యోతి లను వెలిగిస్తూ సమ సమాజ నిర్మాణానికి అడుగులు వేస్తున్న విద్యార్థుల బంధువు గౌరవనీయులైన మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల రాష్ట్ర సెక్రటరీ మల్లయ్య బట్టు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్భంగా హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు వృద్ధులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.



## సమ్మక్క సారక్క జాతరను జాతీయ ఉత్సవంగా గుర్తించాలి

**కొంగు బంగారం" గ్రంథాన్ని ఆవిష్కరించిన సీతక్క**

**సికింద్రాబాద్, విశాలభారతి:**
గిరిజన కుంభమేళా "సమ్మక్క సారలమ్మ జాతర" చరిత్ర ప్రాశస్త్యం, ఆదివాసీ గిరిజన సంప్రదాయాల పైన పరిశోధనాదృష్టితో ఆచార్య సూర్యా ధనంజయ్ రాసిన "కొంగు బంగారం (సమ్మక్క, సారలమ్మ)" గ్రంథాన్ని పంచాయత్ రాజ్, శిశు సంక్షేమ శాఖా మాత్యులు సీతక్క బుధవారం ప్రగతి భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సమ్మక్క సారలమ్మ జాతర చరిత్ర ప్రాశస్త్యం, ఆదివాసీ గిరిజన సంప్రదాయాల గురించి ప్రపంచానికి తెలియజేసే ఉద్దేశ్యంతో "కొంగు బంగారం (సమ్మక్క, సారలమ్మ)" అనే పేరున గ్రంథాన్ని రచించిన ఉస్మానియా తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య సూర్యాధనంజయ్ ను మంత్రి అభినందించారు. ప్రకృతి ఆరాధకులైన ఆదివాసీల సంస్కృతికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలైన సమ్మక్క, సారలమ్మల గురించి బయటి ప్రపంచానికి తెలిసింది చాలా తక్కువనీ, వారి చరిత్రను, సంప్రదాయాలను రచించినట్లయితే ఆదివాసీల చరిత్రను, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసినట్లేనని పేర్కొన్నారు..ఇలాంటి రచనలు మరెన్నో రావాల్సిన అవసరం ఉందని అన్నారు.

సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ ఉత్సవంగా గుర్తించవలసిన అవసరాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ ఉత్సవంగా గుర్తింపుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని తెలియజేశారు. హైకోర్టు అడ్వకేటు, పూర్వ వాణిజ్యపన్నుల అసిస్టెంట్ కమీషనర్ డా. ధనంజయ్ నాయక్, నిజాం కళాశాల సహాయాచార్యుడు డా. రాజారాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఇంటింటికి వైద్యం అందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆలం అప్పయ్య**

**వాజేడ్, విశాలభారతి:** వాజేడు మండల కేంద్ర పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీలో జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు ఈరోజు ప్రతి ఇంటికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు మరియు జ్వరంతో బాధపడే వారిని గుర్తించి రక్త పరీక్షలు డాక్టర్ కొమరం మహేందర్ నిర్వహించి 15 మంది నీ మండల ఆరోగ్య కేంద్రానికి తరలించడం జరిగింది. గుమ్మడిదొడ్డి గ్రామాల్లో మురికి కాలువలను గుర్తించి తిమో పాస్ మందు చలించడం జరిగింది గ్రామాల్లో ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య అధికారి కొమరం మహేందర్ సూచించారు. అనారోగ్యం బాధపడుతున్న 15 మంది వ్యక్తుల ను గుర్తించి ఆ వ్యక్తుల ఒక్కొక్కరి కి నాలుగు బ్లడ్ శాంపిల్ ను తీసుకొని వ్యాధి నిర్ధారణ కొరకు జిల్లావైద్య అధికారి ఆదేశాల మేరకు ములుగు జిల్లా టీ హబ్ కు పంపించడం జరిగింది. మండల తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి కలుషితం కాకుండా చూసుకోవాలని ఎక్కడైనా త్రాగే నీరు పైపు లైన్ లీకేజ్ అయినట్టయితే వెంటనే లీకేజీని వేయాలని పంచాయతీ కార్యదర్శి ఆదేశించారు.



## ప్రజల నాయకుడిని నయీంతో పోల్చడం దుర్మార్గం

**మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**దేవరుప్పుల విశాలభారతి:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్ అధ్యక్షతన మీడియా సమావేశాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ నిన్న సాయంత్రం కొడకండ్ల మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులను దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అడ్డుకొనగా అదే సమయంలో పొట్రోలింగ్ చేస్తున్న కొడకండ్ల మండల ఎస్సై శ్రావణ్ కుమార్ గారికి సమాచారం అందించగా రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారని,ఇదే అదునుగా తీసుకొని కొంతమంది పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పై తప్పుడు ప్రచారాన్ని షోషల్ మీడియాలో షేర్ చేసి ఆయన మనోభావాలను దెబ్బతీసే విధంగా బిఆర్ఎస్ నాయకులు ప్రవర్తించారని, నిత్యం ప్రజల్లో ఉండి ,వారి కష్టాల్లో భాగస్వాములై, కార్యకర్తలకు నేనున్నానని అండగా నిలిచే నాయకుడిని నయీంతో పోల్చి రాయడం దుర్మార్గమైన చర్యని అన్నారు. కార్యక్రమంలో మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్ నాయక్,సీనియర్ నాయకులు మాసంపెల్లి మహేందర్, రెడ్డిరాజుల రమేశ్, పులిపంపుల భాస్కర్, తోటకూరి రమేశ్, ఆయా గ్రామాల అధ్యక్షులు ఓడపెల్లి పుల్లయ్య,నునావత్ నర్సింహా,సంగి రవికుమార్, యూత్ నాయకులు రుద్రోజు చారి, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ హయాంలో బలమైన శక్తిగా భారత్

- మోదీ విజయాలను తెలియజేసేందుకే విజయసంకల్ప యాత్ర
- ఎంపీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి
- హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు




**మరిపెడ, విశాలభారతి :** నరేంద్ర మోదీ హయాంలో గడచిన పదేళ్లలో దేశం బలమైన శక్తిగా మారిందని, ప్రపంచంలో గుర్తింపు పొందటంతో పాటుగా దేశంలోని పేదరిక నిర్మూలనలోనూ బీజేపీ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని హన్మకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు. బుధవారం ఆయన బీజేపీ విజయసంకల్ప యాత్రలో భాగంగా మాజీ మంత్రి విజయరామారావు, రాష్ట్రనాయకుడు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు యలిమంచిలి వెంకటేశ్వరరావు, యాత్ర ప్రముఖులు చాడ శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి డోర్నకల్ నియోజకవర్గంలో పలు రోడ్ షోలు సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరిపెడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని మోదీ హయాంలోనే దేశపురోభివృద్ధి జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతోందన్నారు. మోదీ ప్రభుత్వ విజయాలను ప్రజ ల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్టు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 700గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి 23పాఠశాలలు మంజూరుచేశామని గుర్తుచేశారు. గడప గడపకూ బీజేపీ కార్యక్రమాన్ని అంతా విజయవంతం చేయాలని సూచించారు. పీఎం మోదీ చేపట్టిన చక్కటి సంక్షేమ పథకాలపై అందరికీ అవగాహన పర్చాలన్నారు. కార్యక్రమంలో పార్లమెంటరీ ప్రచారకర్త నూకల వెంకటనారాయణ, అసెంబ్లీ ప్రచారి బీరప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజవర్ధన్ రెడ్డి, యాప సీతయ్య, కోమురయ్య, గాదె రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, బీజేపీ నాయకురాలు భూక్య సంగీత, సహా కార్యదర్శి బీన్న ప్రభాకర్ పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటితో పర్యటనలో పాల్గొన్న చావా

**తిరుమలాయపాలెం, విశాలభారతి:** మండలం పరిధిలోని మహ్మదాపురంలో రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గిరిజన మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారితో పాటు పాల్గొన్న పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ అనంతరం తిరుమలాయపాలెం మండల కళ్యాణలక్ష్మి షాదీముబారక్ పథక 30 మంది లబ్ధిదారులకు మంత్రివర్యులు చెక్కుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తాటికొండ కిరణ్, కోట్ల కిరణ్, మరియు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోడి శ్రీరాములు ఆశయాల సాధనకై పోరాడుదాం

**దేశోజు మధుఐ ఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి**

**నూతనకల్, విశాలభారతి:** మండల కేంద్రంలో కామ్రేడ్ గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ కోడి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కామ్రేడ్ కోడి శ్రీరాములు ప్రమాదవశాత్తు కొత్తగూడెం జిల్లాలో మృతి చెందాడు. ఆయనను స్మరిస్తూ రాష్ట్ర వ్యాపితంగా సంస్మరణ సభ లు జర్పలని ఇచ్చిన పిలుపు లో బాగంగా నూతనకల్ మండల కేంద్రంలో సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ కోడి శ్రీరాములు సాంస్కృతిక ఉద్యమంలో రాష్ట్రంలో తన ఆట,పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేయడంలో కీలకమైన పాత్ర పోషించాడని కొనియాడారు. ఆదివాసీలకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని జరిగే పోరాటాలలో దృఢ సంకల్పంతో నాయకత్వం వహించడమే కాకుండా కళల ద్వారా ప్రజలను సమీకరించడంలో తన వంతు పాత్ర పోషించాడని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గడ్డం పాపయ్య, పులుసు క్రాంతి, ఉప్పుల మణికుమార్, ఉప్పునూతల అంజయ్య, గోగుల మధు, నకరికంటి శ్రీను,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## టెట్ తర్వాతే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

**విద్యార్థి నిరుద్యోగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు పంతం సురేందర్**

**తొర్రూర్ ,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో టెట్ పరీక్ష నిర్వహించిన అనంతరమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తొర్రూర్ లోని స్థానిక బస్సు స్టేషన్ చౌరస్తాలో ని ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై బీఈడీ విద్యార్థులతో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నిరుద్యోగ జేఏసీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు పంతం సురేందర్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు పవన్ లు సమూహంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టెట్ పరీక్ష నిర్వహించి 6 నెలల సమయం పూర్తి అయ్యిందని, విద్యాశాఖ నిబంధనల ప్రకారం సంవత్సరానికి 2 సార్లు టెట్ పరీక్ష నిర్వహించాల్సి ఉండగా, కానీ నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం హడావుడిలో టెట్ పరీక్ష నిర్వహించకుండానే డీఎస్సీ నోటిఫికేషన్ వేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి ఆలోచనల మూలంగా నిరుద్యోగుల జీవితం "వెంకీ పెండ్లి సుబ్బి చావుకు" వచ్చిన చందంగా ఉంటదని వారు ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో ఉద్యోగుల జీవితాలు గాలిలో దీపం లాగా మార్చడం జరిగిందని దాని మూలంగా అనేకమంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఉద్యోగ నోటిఫికేషన్ల పేరుతో విద్యార్థి నిరుద్యోగులను బి ఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్న సంగతి నూతన ప్రభుత్వం గుర్తించాలని వారు హితవు పలికారు. కార్యక్రమంలో విద్యార్థి నిరుద్యోగులు గణిత, సౌజన్య, రమ్య, స్వరూప, అశ్విని, అనిత, అనిల్, లక్ష్మీ ప్రసన్న, రిబ్కా, నీరజ, ఫార్జన, నావజ్, యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మహిళల హక్కుల కై పోరాడుదాం

- దుమ్ముగూడెం మండలం మహాజన సమితి
- మహిళా అధ్యక్ష కార్యదర్శులుగా కుంజ దేవి, ఇసంపల్లి శృతియ



**భద్రాచలం, విశాలభారతి:** మహాజన సమితి మహిళా ఆదివాసిరాష్ట్ర ఉపాధ్యక్షులు కంగాల రమణకుమారి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాటిబోయిన కనక పెదపాటి కామాక్షి దుమ్ముగూడెం మండలం మహాజన సమితి మహిళా అధ్యక్షులు కుంజా దేవిశ్రీ కార్యదర్శిగా ఇసంపల్లి శృతిలయను నియమిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దుమ్ముగూడెం మండలం అధ్యక్ష కార్యదర్శులు కుంజా దేవిశ్రీ , ఇసంపల్లి శృతిలయ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళ పైన జరుగుతున్న సంఘటనలను ప్రభుత్వం అలసత్వం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు మహిళలపై అనేక రకాల దాడులు జరగటానికి మద్యం విచ్చలవిడి అమ్మకాలు వలన యువకులు చెడిపోతున్నారని అంతేకాకుండా డ్రగ్స్ మాఫియా గంజాయి సిగరెట్ వంటి మారకద్రవ్యాలు వలన విద్యార్థులు యువకులు వాటికి బానిసలై అనేక నేరాలకు అత్యాచారాలకు కారణమవుతున్నాయని ప్రభుత్వం తక్షణమే వాటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు

## విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగాలి

**మారగాని వెంకట్ గౌడ్**



**నూతనకల్, విశాలభారతి:** విద్యార్థులు శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలోనీ విద్యార్థులు స్వతహాగా పలు ప్రయోగాలకు సంబంధించిన పరికరాలను తయారుచేసి ప్రదర్శించారు.ఈ ప్రదర్శనలో వారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని కలిగి ఉండడంతో పాటు లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధన కోసం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రయోగాల ప్రదర్శనను తిలకించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కిరామన్న, రమేష్,యశ్వంత్, వీరన్న, మతిన్, రాజేశ్వరి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## అన్నను చంపిన తమ్ముడికి రిమాండ్

**శాలిగౌరారం,విశాలభారతి:**

శాలిగౌరారం మండలం పెర్క కొండారం గ్రామంలో ఈనెల 26న అన్నను తమ్ముడు హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నేరస్తుడిని బుధవారం పోలీసులు పట్టుబడి చేసి జైలుకు పంపించినట్లు నకిరేకల్ టౌన్ సిఐ రాజశేఖర్ ,సర్కిల్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, శాలిగౌరారం ఎస్సై ఐలయ్య బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా కేసును చేదించిన సీఐలను,ఎస్సై ని డిఎస్పి శివరాం రెడ్డి అభినందించారు. సర్కిల్స్ ఏ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెర్క కొండారం గ్రామానికి చెందిన చర్లపల్లి నవీన్, మృతుడు రాం బాబు మధ్యగత 6 7 సంవత్సరాల నుంచి చిన్న చిన్న విషయాలలో తరచు గొడవలు జరుగుతుండేవని ఇదే క్రమంలో ఈనెల 26న పెర్క కొండారం గ్రామంలోని తమ పాత ఇంటి రిపేర్ గురించి అయ్యే ఖర్చు చెరి సగం ఖర్చు పెట్టుకుందామని మృతుడు మేరస్తుడైన తమ్ముడితో చెప్పగా అందుకు నేరస్థుడు తన వద్ద డబ్బులు లేవని నేను ఇవ్వనని చెప్పగా ఇట్టి విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగిందని అట్టి విషయం మనసులో పెట్టుకుని కోపంతో నేరస్తుడు ఇంట్లో ఉన్న కత్తిపీట తీసుకొని మృతున్ని తలపై చేతులపై నరికి తలపై బండరాయితో కొట్టి చంపాడని వెల్లడించారు. మృతుడి తల్లి చర్లపల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపించి నేరస్తుండిని పట్టుకుని రిమాండ్ ను పంపినట్లు సర్కిల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.



## సిడబ్ల్యూసి హమాలీలను ఉద్యోగులుగా గుర్తించాలి

**ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**సూర్యాపేట, విశాలభారతి:** సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ హమాలి కార్మికులను నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన సిడబ్ల్యూసి హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం లో ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు పాల్గొని మాట్లాడారు. 1960 సవంత్సరం లో సూర్యాపేట పట్టణం లో విజయవాడ, హైద్రాబాద్ జాతీయ రహదారిపై శాంతి నగర్ సమీపంలో 5వేల సామర్థ్యం తో సి డబ్ల్యూ సి గోడౌన్ ఏర్పాటు చేయటం జరిగిందనీ తెలిపారు. కాలక్రమేణా ఈ గోడౌన్ ప్రస్తుతం 70 వేల మెట్రిక్ టన్నుల సామర్ధ్యం గల గోడౌన్ గా విస్తరించి తెలంగాణ రాష్ట్రం లోనే మొదటి స్థానం లొకి వచ్చిందన్నారు. ఈ గోడౌన్ లో గతంలో వడ్లు, అపరాలు, యూరియా, సివిల్ సప్లై బియ్యం ఎఫ్ సి ఐ బియ్యం ఎగుమతులు దిగుమతుల తో నడిసేది అని తెలిపారు. ప్రస్తుతం సివిల్ సప్లై బియ్యము ను పూర్తి గా ఖాళీ చేశారని దీనికి కారణం సిడబ్ల్యూ సి అర్ ఎం అఫీస్ కు సివిల్ సప్లై వారికి మద్య ఉన్న ఆర్థిక పరమైన లావాదేవీలు కారణమని రాములు తెలిపారు. దీంతో సివిల్ సప్లై బియ్యం ప్రైవేట్ గిడ్డంగుల లో ఎగుమతి దిగుమతి చేస్తున్నారని, ఎఫ్ సి ఐ బియ్యం రైల్వే పాయింట్ వద్ద ఉన్న గిడ్డంగులు దగ్గర మాత్రమే స్టాక్ పెట్టు తున్నారని అయన అవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు , సి డబ్ల్యూ సి హమాలీ సంఘం అద్యక్షుడు బాలరాజు, యాదయ్య, వెంకన్న , మల్లయ్య, నర్సయ్య, రాములు , గణేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలి

**ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్చార్జ్ రాములు**

**తొర్రూరువిశాలభారతి:** ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్చార్జ్ సీహెచ్ రాములు అన్నారు. ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో తొర్రూరు మండలంలోని హరిపిరాల లోని రావుల రాఘవేందర్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటలో పంట సాగు మెలకువ లపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ ఫామ్ సాగులో ఎరువుల, నీటియాజమాన్యం, వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. దేశంలో అయిల్‌ఫామ్‌కు ఎక్కువ డిమాండ్ ఉన్నందున విదేశాల నుంచి ఈ వంట నూనెను దిగుమతి చేసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ విస్తరణకు ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయిల్‌పామ్ సాగులో చీడపీడలు, వర్షాలు, కోతులు, అడవి పందులు, గాలివానలతో ఎలాంటి నష్టం ఉండదన్నారు. అలాగే ఆయిల్ పామ్ తోటలో అంతర పంటలను సాగు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ జిల్లా కోఆర్డినేటర్ రంజిత్, రైతులు రావుల నరసింహారెడ్డి , జగదీష్ చందర్ రెడ్డి , కదుదుల రాజేష్ , నర్సమ్మ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు పోస్టల్ పథకాలు చేరాలి

**పోస్టల్ ఐ పీఓ సుచందర్**

**పినపాక, విశాలభారతి :** పోస్టల్ శాఖ అందిస్తున్న వివిధ పథకాలు గడపగడపకు తెలియజేయాలని ఐపీఓ సుచందర్ తెలియజేశారు. బుధవారం పినపాక మండలం సీతారాంపురం గ్రామంలో మణుగూరు సబ్ డివిజన్ పోస్టల్ ఉద్యోగులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోస్టల్ శాఖ అందిస్తున్న పథకాలు ప్రజలందరికీ చేరాలని ఉద్దేశంతో ప్రతీ గ్రామపంచాయతీ పరిధిలో పోస్టల్ కార్యాలయం ఏర్పాటు చేసినట్లుగా తెలియజేశారు. పోస్టల్ శాఖ నిర్దేశించిన లక్ష్యాలను ఉద్యోగులు కచ్చితంగా చేరాలని ఆదేశించారు. తపాలా శాఖ కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రజలకు సేవలందిస్తోందన్నారు. తపాలా శాఖ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. చిన్న మొత్తాల పొదుపు, బీమా, సేవింగ్ బాండ్స్, బాలికల కోసం సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. తపాలా సేవలపై గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నిరుపేదలకు తపాలా సేవలను అందుబాటులోకి తెస్తేనే గ్రామాల్లో ఉన్న పోస్టల్ కార్యాలయాల్లో శాఖను ప్రజలు ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీల్ సత్యనారాయణ, పోస్టల్ ఉద్యోగులు దీక్షితులు, సర్వేశ్వరరావు, శ్రీనివాసరావు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



## సీవీ రామన్ ఆదర్శంతో ముందుకు సాగాలి

**సైన్స్ డే వేడుకల్లో జానంపేట జిల్లా పరిషత్ హెడ్మాస్టర్ కారం విజయలక్ష్మి**

**పినపాక, విశాలభారతి:** యువత సీవీ రామన్ సేవలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జానంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ కారం విజయలక్ష్మి అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పినపాక మండలం జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు సైన్స్ డేలో అన్ని సబ్జెక్టుల నుంచి వివిధ నమూనాలు ప్రదర్శించారు. లైఫ్ ప్రాసెసింగ్, స్వచ్ఛ భారత్, గ్లోబల్ వార్మింగ్, ఐఆర్ సెన్సార్ సెక్యూరిటీ అలారం, క్షేత్రగణితం మొదలగు మోడల్స్ ఎగ్జిబిషన్లను నిర్వహించారు. ముందుగా సీవీ రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెడ్మాస్టర్ కారం విజయ లక్ష్మి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న దేశంలో జాతీయ సైన్స్ వేడుకలు జరుపుకుంటారన్నారు. మన జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచుకోవడానికి, మన జీవితాలను సరళతరం చేయడానికి అహర్నిశలు శాస్త్రవేత్తలు చేస్తున్న ప్రయత్నాలను గుర్తించడానికి ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**సూర్యాపేట, విశాలభారతి:** స్వపరిపాలన దినోత్సవంను జిల్లా కేంద్రంలోని మోంటిస్సోరి ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రణబోతు రవీందర్ రెడ్డి, సుజిత మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం నిర్వహించడం వలన విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయుటకు దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సుధాకర్ రెడ్డి, సాగర్, వెంకటేశ్వర్లు, భాస్కర్, దేవేందర్, వెంకటేశ్వర్లు, వెంకన్న ,చంద్రకళ, రాజశ్రీ, ఉషా, స్రవంతి, జానకి, సృజన,శ్వేత, సునిత, ఇందిరా,సుమ, కళ్యాణి, సుమలత లక్ష్మీ ,బేబీ,ప్రమీల, స్వర్ణలత, వర్ష, పాల్గొన్నారు.



# గోల్డ్ మెడల్ సాధించిన సీనియర్ జర్నలిస్ట్

**సూర్యాపేట, విశాలభారతి :** సూర్యాపేటకు చెందిన సీనియర్ ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణ జర్నలిజం లో గోల్డ్ మెడల్ సాధించారు. బుధవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ 16 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై చేతుల మీదుగా జర్నలిజం విభాగంలో పిహెచ్ డి పట్టా, గోల్డ్ మెడల్ అందుకున్నారు. 'తెలుగు న్యూస్ చానల్స్ లో ఉదయం ప్రసారమయ్యే రాజకీయ చర్చలు ఒక అధ్యయనం' అన్న టాపిక్ పై బంటు కృష్ణ పరిశోధన పూర్తి చేశారు. 2016 17 సంవత్సరానికి గాను పి హెచ్. డి జర్నలిజం విభాగంలో యూనివర్సిటీ టాపర్ గా నిలవడంతో కృష్ణను గోల్డ్ మెడల్ వరించింది. తనకు గోల్డ్ మెడల్ రావడానికి సహకరించిన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్స లర్ తంగేడ కిషన్ రావు కు, రిజిస్ట్రారు ఆచార్య బట్టు రమేష్ కుమార్ కు, గైడ్ కడియాల సుధీర్ కుమార్ కు విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి, మిత్రులు, బంధువులకు ఈ సందర్భంగా బంటు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. తాను సాధించిన ఈ ఘనతను జన్మనిచ్చిన అమ్మ అయ్యకు, సమీకరించు బోధించు, పోరాడు అన్న భారత రాజ్యాంగ నిర్మాత, స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అంకితమిస్తున్నట్టు చెప్పారు. జర్నలిజంలో బంగారు పతకం సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్న డాక్టర్ బంటు కృష్ణను తోటి జర్నలిస్టులు, పలువురు అధికారులు, రాజకీయ నాయకులు, టియుడబ్ల్యూజే ఐజేయు నాయకులు, హితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులు, కవులు, రచయితలు, కార్టూనిస్టులు శుభాకాంక్షలుతో ముంచెత్తారు.




# షీ టీమ్స్ పై అవగాహన సదస్సు

**సూర్యాపేట, విశాలభారతి:** ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు , షీ టీమ్స్ ఇన్చార్జి సూర్యాపేట డిఎస్పి జి. రవి ఆధ్వర్యంలో బుధవారం సూర్యపేట షీ టీం ఎస్ఐ ప్రవీణ్ సూర్యాపేట రూరల్ పరిధి లోని ఇమాంపేట ఆదర్శ పాఠశాలలో షీ టీమ్స్ పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు మరియు పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆట, పాటల తో విద్యార్థి విద్యార్థినిలకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీ టీం ఎస్సై ప్రవీణ్ , హెడ్ కానిస్టేబుల్ జాఫర్, హెడ్ కానిస్టేబుల్ ఎల్లా రెడ్డి , మహిళ కానిస్టేబుల్ సాయి జ్యోతి , పాఠశాల ప్రిన్సిపల్ బి. శంకర్ నాయక్ , కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి, విద్యార్థులు పాల్గొన్నారు.



# దేవుని గుట్ట క్వారీ పనులు తక్షణమే ఆపాలి

- దుబ్బ రాజశేఖర్ గౌడ్
- బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు

**దేవరుప్పుల, విశాలభారతి**: శ్రీ వానకొండయ్య లక్ష్మీనర్సింహ్మ స్వామి గుట్టపై క్వారీ పనులకు ఏడాది క్రితం శ్రీకారం చుడితే ప్రజల అభ్యంతరించడం వలన నిలిపివేయడం జరిగింది. తిరిగి మళ్లీ ప్రారంభించేందుకు చేసిన యత్నాన్ని గిరిజనులు అడ్డుకున్నారు. వివరాళ్లోకెళ్తే మండలంలోని కడవెండి, ధర్మాపురం రెవెన్యూ పరిధిలోని వానకొండయ్య గుట్టపై క్వారీ ఏర్పాటు చేసుకోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రోహిత్ మినరల్ గ్రానైట్ కంపెనీకి 25 ఏళ్ల పాటు లీజుకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.లకావత్ తండా పరిధి 37 సర్వే నంబరు లోని సుమారు పది ఎకరాల పరిధి గుట్టపై 2022 అక్టోబర్ 18న క్వారీ తవ్వకాలకు యంత్రాలు దింపగా పరిసర గ్రామాల రైతులు, ప్రజలు అడ్డుకుని తిప్పిపంపించారు. ఈ విషయంలో గుట్ట యంత్రాలను అడ్డుకుని పంపించిన గిరిజనులు, పూజారితో పాటు కడవెండికి చెందిన పలువురిపై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదైంది. కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీనర్ సుంకరనేని కోటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి వడపల్లి సోమన్న, గణేష్, అన్వేష్, రమేష్, కళ్యాణ్,బెల్లి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఐక్యతే మహాబలం

- ప్రతి పోరాటంలోనూ ముందువరుసలో గిరిజనులు
- సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో ముందుకు సాగాలి
- ఏకవాఖ్య తీర్మాణాలతో తండాల్లో పోటీకి చెక్



**మరిపెడ, విశాలభారతి:** గిరిజనులు అంతా కలిసి ఐక్యంగా ఉండాలని, ఐక్యంగా ఉండి అనుకున్నవి సాధించుకోవాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ సూచించారు. సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి కుటుంబం భవిష్యత్ కాలంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి భోగ్ బండారో కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, రాష్ట్ర ఆదివాసి అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. తొలుత భోగ్ బండారోకు సంబంధించి పూజా క్రతువును బంజార పరంపరలో కొనసాగించారు. అనంతరం పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో తండాల్లోని లంబాడీ సోదరులు విడి విడిగా మిగిలిపోయారని, అంతా కలిసి ఏకతాటిపై ఉంటేనే సామాజికవర్గ పరంగా బలపడతామన్నారు. బంజారుల ఆరాద్య దైవం అయిన సంత్ సేవాలాల్ సూచనలు ఆచరణనీయమని, ఆయన పాటించిన జీవన నిబంధనలు తప్పక అన్ని బంజార కుటుంబాలు పాటించాలని కోరారు. ఆయన చూపిన మార్గంలో నడచిన ప్రతి ఒక్క లంబాడీ సోదరుడు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తాడన్నారు. తండాల్లో రానున్న ఎన్నికల్లో ఏకగ్రీవం చేసుకోవాలని అంతా కలిసి ఏకవాఖ్యంపై ఉండి బలమైన నాయకుడిని ఎన్నుకుని తండాను అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. గత పాలకులు తండాలను జీపీలుగా చేసినప్పటకి పాలన సౌధాలు, రెవెన్యూ పరిధులు మార్చకుండా గిరిజనులకు అన్యాయం చేశారన్నారు. మోసపూరితమైన మాటలతో లంబాడీలకు రిజర్వేషన్లు అందించటంలో కూడా ఆలస్యం చేశారన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుధాకర్, తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో రేవతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, మాజీ సర్పంచ్ భూక్య కృష్ణా, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యువత మోసపోవద్దు

- మోసపూరిత ఏజేన్సిలపై కఠినంగా వ్యవహారిస్తాం
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు



**సూర్యాపేట, విశాలభారతి:** నిరుద్యోగ యువత మోసపూరితమైన మాటలను నమ్మి ఉద్యోగాల వేటలో యువత మోసపోవద్దు అని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో టోకరా అనే శీర్షికతో వివిధ తెలుగు దినపత్రికలో వచ్చిన వార్తలకు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ స్పందిస్తూ కలెక్టరేట్ లో శానిటేషన్ (స్కావెంజర్) నిమిత్తం కమిటీ ద్వారా ముగ్గురు స్కావెంజర్లను టెండర్ నిర్వహించి మణికంఠ ఏజెన్సీ ద్వారా సెప్టెంబర్,2023 మాసంలో తీసుకోవడం జరిగిందన్నారు. ఉద్యోగాల పేరిట మణికంఠ ఏజెన్సీ ఇతరుల వద్ద నుండి వసూలు చేసిన డబ్బులకు కలెక్టరేట్ కు సంబంధం లేదని బద్నాం చేసే ఏజెన్సీలపై కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. సంబంధిత కమిటీ ద్వారా అవుట్ సోర్సింగ్ పద్ధతిపై నియమించిన వివరాలను జిల్లా ఎస్ పి రాహుల్ హెగ్డే కి పంపించటం జరిగిందని, మోసపూరితంగా నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేసిన మణికంఠ ఏజెన్సీ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్ పి కి సూచించారు. యువత మోసపోకుండా సంబంధిత శాఖ ల అధికారులను, ఉపాధి కల్పన కార్యాలయంలో ఉద్యోగ వివరాలు తెలుసుకోవాలని ఎక్కడ కూడా ఏజెన్సీ లకు డబ్బులు ఇచ్చి మోసపోకుడదని యువతకు సూచించారు.



# ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అన్ని స్థానాల్లో గెలిపించాలి

- బిఆర్ఎస్ నేతలు కల్లు తాగిన కోతులు. ఎస్.యాదగిరి
- సీఎం ,డిప్యూటీ సీఎం లకు పాలాభిషేకం ఎస్.యాదగిరి

**సికింద్రాబాద్, విశాలభారతి:** బి ఆర్ ఎస్ నేతలు కల్లు తాగిన కోతులు అని కాంగ్రెస్ సీనియర్ నేత ఎస్.యాదగిరి అన్నారు. 500 గ్యాస్,మరియు 200 యూనిట్స్ విద్యుత్ కు జీరో బిల్ ప్రకటించిన సందర్భంగా బుధవారం అడ్డగుట్ట బస్టాండ్ లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ఫోటోలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిపేస్టో లో ప్రకటించిన 6 గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తున్న ప్రజల ఆదరాభిమానాలు పొందున్న వేళా బి ఆర్ ఎస్ జీర్ణించుకోలేక పోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అన్ని స్థానాల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని యాదగిరి పిలుపునిచ్చారు. జోడు మోసగాళ్ళు అయిన బి ఆర్ ఎస్ ,బీజేపీ కి తగిన బుద్ధి చెప్పాలని హెచ్చరించారు.కార్యక్రమంలో జి.యల్లమ్మ, సునీత,లలిత, బి.లక్ష్మీ, కమల, అరుణ, అర్జున్, ఈ. యాదగిరి, సాలమ్మ, రాణి,చిలకమ్మ,పి. యాదగిరి పాల్గొన్నారు.



# మానవత్వాన్ని ప్రబోధించిన ఆధ్యాత్మికవేత్త సంత్ సేవలాల్

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ మల్లు రవి**

**సికింద్రాబాద్, విశాలభారతి:** మానవత్వాన్ని ప్రబోధించిన ఆధ్యాత్మికవేత్త సంత్ సేవలాల్ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ మల్లు రవి అన్నారు. గురువారంఐక్య మాదిగ హక్కుల సదన సమతి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు నానాపురం శివరాజ్ మాదిగ నివాసంలో కాశీ నుంచి వచ్చిన గురు సంత్ సత్పాల్ సింగ్ మహారాజ్ ఆశీర్వాదం తీసుకొని సంతు రవి గురు మహారాజు ఆలయం గురించి తెలంగాణ రాష్ట్రంలో 50 ఎకరాల స్థలం 100 కోట్ల రూపాయలతో కాశీలో ఉన్నటువంటి స్వర్ణ దేవాలయంలాగా నిర్మించినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గవర్నమెంట్ అధికారికంగా సంతు గురు రవిదాస్ మహారాజ్ జయంతిని జరపాలని గవర్నమెంట్ సెలవు ప్రకటించాలని ఆయన కోరారు.కులాలు లేవు, మతాలు లేవని బోధించి భక్తి ఉద్యమాల్లో తనదైన మార్కు వేశారన్నారు. దళితుల కుటుంబాల్లో ఆయన జననం దళిత జాతికే గర్వకారణం అన్నారు.ఆయన ఆలోచన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శం అన్నారు.ఆయన మార్గం అనుసరణీయం అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అధ్యక్షులు హెచ్ఆర్ మోహన్ తెలంగాణ తాత్కాలిక చైర్మన్ పుష్పలీల దళిత సంఘాలు కాంగ్రెస్ నాయకులు వైయస్సార్సీపి నాయకులు నానాపురం జయరాజ్ మాదిగ, చింతల బాబురావు, నర్సింగ్ రావు, బిక్షపతి, ప్రమోద్ మహారాజ్, దక్షిణాది రాష్ట్రాల ప్రచారకర్త జి సాయికుమార్, నానాపురంరాజ్ కుమార్ పాల్గొన్నారు.



# బావుల్లో నీళ్లు లేక ఎండుతున్న పంటలు.

**కంటనీరు పెడుతున్న రైతులు.**



**సైదాపూర్, విశాలభారతి:** వర్షాకాలంలో భారి వర్షాలు కురవడంతో పంటచేన్లు కొట్టుకుపోయి వరి పంటలు, మొక్కజొన్న, పత్తి, పసుపు పంటల దిగుబడి లేక రైతన్నలు అప్పుల ఊబిలో చిక్కుకొని పోయారు. వర్షాలు బాగా కురవడంతో భూ గర్భజలాలు పెరుగుతాయని వేసంగి పంటలు వేసుకోవచ్చని రైతులు వేసంగి వరి పంటలు వేసుకున్నా అది వారికి శాపంగా మారింది. వేసవి కాలం రాకముందే తోట బావులతో నీళ్లు లేక వరిపంటలు ఎండిపోతున్నాయి. నీరులేక ఎండిపోయిన వరి పంటలను రైతన్నలు పశుగ్రాసం కొరకు కూలీలతో కోపిస్తున్నారు.ఒక్కో రైతు వారికి పశువులు లేక పంటపొలాలను అగ్నితో తగులబెడుతున్నారు. పూర్తివివరాల కరీంనగర్ జిల్లా
సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి ఎగ్లాస్ పూర్ సోమారం సైదాపూర్ వెన్కేపల్లి దుద్దెనపల్లి రామచంద్రాపూర్ ఘనపూర్ రాయికల్ తదితర గ్రామంలో ఉన్న రైతులు పంటలు పండక గోసపడుతున్నారు. వర్షాలు ఎక్కువగా పడడంతో పంటలు సరిగా రాలేదని వాపోయారు. కాకతీయ కాలువ బందు కావడంతో నీరు రాక పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఉన్న బావులు కూడా ఎండిపోయి పొలాలు బీటలు వారుతున్నయని, పంట పొలాలు ఎండుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమకు నష్టపరిహారం ఇచ్చి అదుకోవలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వర్షం జాడలేక ప్రభుత్వం సాగునీరు విడుదల చేయక పంట పొలాలు బీటలు వారడంతో కాలువ, చెరువుల కింద వ్యవసాయం చేస్తున్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండుతున్న పంటలను చూసిన రైతులు తట్టుకోలేకపోతున్నారు. నాట్లు వేశామని ఆనందపడిన రైతులు సాగునీరు లేక ఎండుతున్న పంటలను చూసి రైతులు బావురుమంటున్నారు. సకాలంలో వర్షాలు పడతాయి.. కాలువలో సాగునీటికి ఇబ్బంది ఉండదని పంటలు వేసిన అన్నదాతల ఆశలు ఆవిరయ్యాయి. కాలువలో నీటిసరఫరా నిలిచిపోవటంతో ఏ మేరకు పంట చేతికొస్తుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.





# సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి కావాలి.

- రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి
- ఓయూలో ముగిసిన సోషియాలజీ జాతీయ సదస్సు

**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి నమూనా కావాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి పేర్కొన్నారు.ఓయు సోషియాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "తెలంగాణ పునర్నిర్మాణము : ఎమర్జింగ్ ఇష్యూస్, పాలసీ ఇంటర్వెన్షన్స్ అండ్ డెవలప్మెంట్ ప్రాస్పెక్ట్ "అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సు బుధవారం ముగిసింది. ఓయూ ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 133 లో జరిగిన ముగింపు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రొ. ఆర్ .లింబాద్రి మాట్లాడుతూ గత పది ఏళ్ల తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగింది, ఇప్పుడు ఏం జరగాలి అనే అభివృద్ధి దృక్పదాలపై జాతీయ సదస్సును నిర్వహిస్తున్నందుకు సోషియాలజీ డిపార్ట్మెంట్ ను ఆయన అభినందించారు. తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరెందుకు తగిన కృషి జరగాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి దృక్పథాలలో అనేక నమూనాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో అనగారిన వెనుకబడిన వర్గాల తో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధి, దళిత గిరిజన అభివృద్ధి మొదలైన అంశాలు చూడాల్సి ఉంటుందన్నారు. ముగింపు సదస్సుకు గౌరవ అతిథిగా హాజరైన ఐ సి ఎస్ ఎస్ ఆర్ ఎస్ ఆర్ సి డైరెక్టర్ ప్రొ. బి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ పునర్ నిర్మాణము లో సుస్థిరమైన అభివృద్ధి ఎంతో కీలకమైంది అన్నారు.


అధ్యాపకులను, విద్యార్థులను పరిశోధనలు చేసేందుకు గాను ఐ సి ఎస్ ఎస్ ఆర్ ఆర్థిక సహాయం అందిస్తూ ప్రోత్సహిస్తుందని అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు. జాతీయ సదస్సు డైరెక్టర్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సి. గణేష్ మాట్లాడుతూ. పాలసీ నిర్ణయాలలో ఇప్పటివరకు అధికారులు, రాజకీయ నాయకులు మాత్రమే భాగస్వాములు అవుతున్నారని అయితే ఇందులో అకాడమీషన్స్ ను కూడా భాగస్వాములను చేస్తే అభివృద్ధి ప్రణాళికలు సమర్థవంతంగా తయారు చేయవచ్చు అన్నారు. తమ ఉద్దేశం తెలంగాణ సమాజం అభివృద్ధి కావాలన్నదేనని అందుకే మూడు రోజుల జాతీయ సదస్సు నిర్వహించామని వివరించారు.సదస్సులో పరిశోధన పత్రాలు, డిబేట్స్ డిస్కషన్ అన్నింటినీ క్రోడీకరించి తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఒక నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఓయూ సోషల్ సైన్స్ డీన్ ప్రొ. కె. అర్జున్ రావు, సోషియాలజీ బి ఓ ఎస్ చైర్మన్ ప్రొ. పి .విష్ణుదేవ్, జాతీయ సదస్సు కో డైరెక్టర్ డాక్టర్ బీనవేణి రామ్ షెఫర్డ్, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# న్యూజిలాండ్‌లో 'కన్నప్ప' సెకండ్ షెడ్యూల్

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' రెండో షెడ్యూల్‌ను ప్రారంభించారు. ఈ మేరకు చిత్రయూనిట్ న్యూజిలాండ్‌కు వెళ్లింది. అక్కడ రెండో షెడ్యూల్‌ను ప్రారంభించినట్టుగా తెలిపారు. ఆల్రెడీ న్యూజిలాండ్‌లో 90 రోజుల పాటు నిర్విరామంగా ఫస్ట్ షెడ్యూల్‌ను కంటిన్యూ చేశారన్న సంగతి తెలిసిందే. ఫస్ట్ షెడ్యూల్ అయ్యాక చిత్రయూనిట్ అంతా ఇండియాకు తిరిగి వచ్చింది. కాస్త గ్యాప్ తీసుకున్న కన్నప్ప టీం మళ్లీ ఇప్పుడు సెకండ్ షెడ్యూల్‌ను గ్రాండ్‌గా ప్రారంభించింది. ఈ మేరకు న్యూజిలాండ్‌లో దిగిన విష్ణు మంచు ఓ వీడియోను షేర్ చేశారు. ఇందులో మోహన్ బాబు, విష్ణు మంచు కనిపిస్తున్నారు. ఈ రెండో షెడ్యూల్‌లో ఒళ్లు గగుర్పొడిచే సీన్లను చిత్రీకరిస్తున్నట్టుగా తెలుస్తోంది. కన్నప్ప సినిమాపై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అంచనాలున్నాయన్న సంగతి తెలిసిందే. ఇది వరకు ఎన్నడూ చూడని ఓ దృశ్యకావ్యంగా కన్నప్ప మూవీని తెరకెక్కిస్తున్నారు. న్యూజిలాండ్, థాయ్‌లాండ్, ఇండియాకు చెందిన అత్యంత ప్రతిభావంతులైన ఆర్టిస్టులు, టెక్నీషియన్లతో షూటింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే. న్యూజిలాండ్‌లోని అందమైన ప్రదేశాల్లో సినిమాను షూట్ చేస్తున్నారు. విష్ణు మంచు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, ప్రభాస్ వంటి మహామహులెంతో మంది నటిస్తున్నారు. మహా భారతం సీరియల్‌ను తీసిన ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి హాలీవుడ్ సినిమాటోగ్రఫర్ షెల్డన్ చౌ పని చేస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా రాబోతోన్న ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ల మీద మోహన్ బాబు నిర్మిస్తున్నారు.

# అందాల రాశి కన్నుల విందు



టాలీవుడ్ ప్రేక్షకులకు ఊహలు గుసగుసలాడే సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా దశాబ్ద కాలంగా అలరిస్తూనే ఉంది. హీరోయిన్ గా మొదటి సినిమాతోనే మంచి మార్కులు దక్కించుకున్న ఈ అమ్మడు ఇండస్ట్రీ లో టైర్ 2 హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా నిలిచింది. ఈ మధ్య కాలంలో కోలీవుడ్ లో కూడా బిజీ బిజీగా ఉన్న ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలతో బాలీవుడ్ ముద్దుగుమ్మలకు కూడా పోటీ అన్నట్లుగా నిలుస్తుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. నడుము నాభి అందాలను చూపిస్తూ క్లీ వేజ్ షో చేసిన ఈ అమ్మడి ఔట్ ఫిట్ కి అంతా కూడా వావ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ రేంజ్ లో అందంగా కనిపిస్తున్న రాశి ఖన్నాను టాలీవుడ్ లో స్టార్ హీరోలు పట్టించుకోలేదు అనే అభిప్రాయంను కొందరు
వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి తెలుగులో సినిమాలు లేవు. ఒకటి రెండు చర్చల దశలో ఉన్నట్లు సమాచారం అందుతోంది. త్వరలోనే టాలీవుడ్ లో మళ్లీ బిజీ అయ్యేట్లుగా వరుసగా సినిమాల్లో ఈ అమ్మడు ఛాన్స్ లు దక్కించుకుంటుందని అంతా కూడా నమ్మకంగా ఉన్నారు.

# ఉదయ్ కిరణ్ నువ్వు నేను మార్చి లో రీ రిలీజ్ !




తెలుగు సినీ పరిశ్రమలో నటుడిగా సూపర్ క్రేజ్ ను సంపాదించుకున్న వారిలో ఒకరు అయినటువంటి ఉదయ్ కిరణ్ కొంత కాలం క్రితం నువ్వు నేను అనే సినిమాలో హీరో గా నటించిన విషయం మన అందరికీ తెలిసిందే. ఈ మూవీ లో అనిత హీరోయిన్ గా నటించగా ... టాలీవుడ్ ఇండస్ట్రీ లో సూపర్ క్రేజ్ కలిగిన దర్శకులలో ఒకరు అయినటువంటి తేజ ఈ మూవీ కి దర్శకత్వం వహించాడు. సునీల్ ఈ మూవీ లో ముఖ్య పాత్రలో నటించగా ... ఆర్ పి పట్నాయక్ ఈ సినిమాకు సంగీతం అందించాడు. ఈ మూవీ పెద్దగా అంచనాలు లేకుండా మామూలు సినిమాగా 2001 వ సంవత్సరం ఆగస్టు 10 వ తేదీన థియేటర్ లలో విడుదల అయింది. ఇకపోతే పెద్దగా అంచనాలు లేకుండా థియేటర్ లలో విడుదల అయిన ఈ సినిమా విడుదల అయిన మొదటి రోజు మొదటి షోకే బాక్స్ ఆఫీస్ దగ్గర సూపర్ సాలిడ్ బ్లాక్ బాస్టర్ టాక్ ను తెచ్చుకుంది. దానితో ఈ మూవీ కి కలెక్షన్ లు కూడా జోరుగా పెరిగాయి. చివరగా ఈ మూవీ అదిరిపోయే రేంజ్ కలెక్షన్ లను బాక్స్ ఆఫీస్ దగ్గర వసూలు చేసి ఆ సమయంలో బారి బ్లాక్ బస్టర్ విజయాన్ని నమోదు చేసుకుంది.ఇలా ఆ సమయం లో అద్భుతమైన విజయం సాధించిన ఈ సినిమాను తిరిగి మళ్లీ థియేటర్ లలో రీ రిలీజ్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ మూవీ బృందం వారు ఈ సినిమాకు సంబంధించిన రీ రిలీస్ పనులను ప్రారంభించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఈ మూవీ ని ఈ సంవత్సరం మార్చి నెలలో రీ రిలీస్ చేసే ఆలోచనలో ఈ చిత్ర బృందం ఉన్నట్లు ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటనను కూడా మరో కొన్ని రోజుల్లో విడుదల చేయబోతున్నట్లు ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ నెం 32

# నేడు టైటిల్ అనౌన్స్‌మెంట్

హీరో శ్రీవిష్ణు, దర్శకుడు హసిత్ గోలి ఫస్ట్ కొలాబరేషన్ లో 'రాజ రాజ చోర'చిత్రంతో నవ్వుల వర్షం కురిపించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మించబోయే కొత్త చిత్రం కోసం మళ్లీ కలిశారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. బ్యానర్ ప్రొడక్షన్ నెం 32 అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్ చాలా ఫన్ జనరేట్ చేస్తోంది. ఈ సినిమా టైటిల్‌ని రేపు శ్రీవిష్ణు పుట్టినరోజు సందర్భంగా ప్రకటించనున్నారు. దానికి నామకరణం ఈవెంట్ అని పేరు పెట్టారు. ఇది అచ్చతెలుగు సినిమా అని చెప్పడమే దీని ఉద్దేశం. 'Wait up! You will be satisfied," అని పోస్టర్ పై రాసుంది. పోస్టర్ సూచించినట్లుగా ఈ కొత్త చిత్రం బిగ్గర్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది. సూపర్ హిట్ రాజ రాజ చోరాతో ఆకట్టుకున్న హసిత్ గోలీ శ్రీవిష్ణును హిలేరియస్ పాత్రలో ప్రజెంట్ చేయడానికి మరొక వినోదాత్మక, విన్నింగ్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. మరోవైపు, శ్రీవిష్ణు తన గత చిత్రం 'సామజవరగమన' బ్లాక్‌బస్టర్‌గా సక్సెస్ తో టాప్ ఫామ్‌లో వున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు రేపు అనౌన్స్ చేయనున్నారు.






# భూతద్దం భాస్కర్ నారాయణ అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్ధం భాస్కర్ నారాయణ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈ సినిమాకి పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో అలరించిన ట్రైలర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచింది. మార్చి 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపధ్యం ప్రీరిలీజ్ ట్రైలర్ ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. భయాన్ని కలిగించే ఓ లాఫింగ్ ఎఫెక్ట్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. హీరో శివ క్యారెక్టర్ ని బిగినింగ్ లో ఓ ఫన్ నోట్ లో ప్రజెంట్ చేశారు. ఎప్పుడైతే సీరియల్ కిల్లర్ కేసు తెరపైకి వచ్చిందో కథ ఉత్కంఠగా మారుతుంది. ప్రీరిలీజ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హీరో శివ కందుకూరి మాట్లాడుతూ.. ఈ సినిమా ప్రతి ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులు అద్భుతంగా రిసీవ్ చేసుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మా కంటెంట్ కు అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రీరిరిలీజ్ ట్రైలర్ కూడా మీ అందరికీ నచ్చడం చాలా సంతోషంగా వుంది. సినిమా ప్రమోషన్స్ ని చాలా యూనిక్ చేశాం. దీనికి ప్రేక్షకుల నుంచి కూడా చాలా మంచి స్పందన వచ్చింది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. సినిమా చాలా నమ్మకంగా వున్నాం. మా సినిమాని ప్రేక్షకులు అద్భుతంగా ఆదరిస్తారనే నమ్మకం వుంది. మాకు పరిశ్రమ నుంచి కూడా మంచి ఆదరణ దొరికింది. చాలా మంది సపోర్ట్ చేశారు. ఓటీటీ డీల్ క్లోజ్ అవ్వడంతో మా సినిమాపై మరింత నమ్మకం పెరిగింది. గీతా డిస్ట్రిబ్యూషన్ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇవన్నీ మాకు మరింత నమ్మకాన్ని పెంచింది. దర్శకుడు నిర్మాతలకు టీం అందరికీ థాంక్స్. మార్చి 1న సినిమా వస్తోంది. సక్సెస్ మీట్ లో కలుద్దాం' అన్నారు.

# రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి ట్రైలర్



వెంకట శివ సాయి ఫిల్మ్స్ పతాకంపై మణికొండ రంజిత్ సమర్పణలో సత్యరాజ్ ను దర్శకుడిగా పరిచయం చేస్తూ.. ముత్యాల రామదాసు గారు మరియు నున్నా కుమారి గారు సంయుక్తంగా నిర్మించిన చిత్రం "రాజుగారి అమ్మాయి.. నాయుడుగారి అబ్బాయి". నూతన తారలు రవితేజ నున్నా హీరోగా, నేహ జురెల్ హీరోయిన్ గా నటించారు. యువ ప్రతిభావంతులు కలిసి రూపొందిస్తున్న "రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి" చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు విశేష స్పందన లభించింది. ప్రేక్షకుల్లో ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన ట్రైలర్ ఆ అంచనాలను రెట్టింపు చేసేలా ఉంది.హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో బుధవారం 'రాజు గారి అమ్మాయి నాయుడు గారి అబ్బాయి' ట్రైలర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. తెలుగు సినీ దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్ గారి చేతుల మీదుగా ట్రైలర్ విడుదలైంది. ఈ సందర్భంగా దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్ గారు మాట్లాడుతూ.. "రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి అనేది అందరికీ బాగా కనెక్ట్ అయ్యే టైటిల్. విలేజ్ బ్యాక్ డ్రాప్ కథతో దర్శకుడిగా సత్యరాజ్ మొదటి సినిమా చేశాడు. సినిమాలో కమర్షియల్ అంశాలు దండిగా ఉన్నాయి. సత్యరాజ్ కి ఆల్ ది బెస్ట్. అలాగే ముత్యాల రామదాసు గారు ఛాంబర్ లోనూ, కౌన్సిల్ లోనూ అనేక పదవుల్లో సేవలు అందించారు. చిన్న సినిమాలకు, నిర్మాతలకు ఎప్పుడూ అండగా ఉంటుంటారు. హీరో రవితేజ నున్నా ట్రైలర్ లో బాగా చేశాడు. పక్కింటి అబ్బాయిలా కనిపిస్తున్నాడు. హీరోయిన్ నేహ కూడా ఎటువంటి బెరుకు లేకుండా చాలా బాగా చేసింది. ఈ చిత్రం ఘన విజయం సాధించి.. నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను" అన్నారు.

# క్లీ వేజ్ షో మెరుపుల రీతు

పెళ్లి చూపులు సినిమాతో నటిగా మంచి పేరు దక్కించుకున్న రీతు వర్మ తెలుగు మరియు తమిళంలో పలు సినిమాల్లో నటించడం ద్వారా మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. ఈ మధ్య కాస్త స్లో అయిన రీతు వర్మ సోషల్ మీడియా ద్వారా మాత్రం రెగ్యులర్ గా అందమైన ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజా ఫోటో షూట్ లో క్లీ వేజ్ షో తో అలరించింది. ఆకట్టుకునే అందం తో పాటు చాలా అందంగా ఫోజ్ ఇవ్వడంతో ముద్దుగుమ్మ రీతు వర్మ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. క్లీ వేజ్ షో మెరుపులతో రీతు వర్మ చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సహ నటిగా కెరీర్ ను ఆరంభించిన ఈ అమ్మడు హీరోయిన్ గా పెళ్లి చూపుల ద్వారా హిట్ అందుకుంది. ఆ తర్వాత వరుసగా హీరోయిన్ గా సినిమాలు చేస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదు. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తున్న నేపథ్యంలో మళ్లీ టాలీవుడ్ లో బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇంత అందంగా ఉన్నా కూడా రీతూ వర్మకు ఎందుకు ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే అందాల ఆరబోత చేస్తే కచ్చితంగా ముందు ముందు బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.



# ఎన్.శంకర్ నిర్మాతగా, దర్శకత్వంలో మూడు హిస్టారికల్ వెబ్ సీరీస్‌లు..



మనం తెరకెక్కించే సినిమాలో వాణిజ్య అంశాలతో పాటు సామాజిక ప్రయోజనం కూడా వుండాలని నమ్మే దర్శకుల్లో ఎన్.శంకర్ అగ్రగణ్యుడు. ఎన్‌కౌంటర్, శ్రీరాములయ్య, జయం మనదేరా, ఆయుధం, భద్రాచలం, జై భోలో తెలంగాణ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలకు దర్శకత్వం వహించారు ఎన్.శంకర్. ఆయన ప్రతి సినిమా ఇప్పటికీ ప్రతి తెలుగువాడి మనసులో చెరగని ముద్ర వేసుకుంది. అయితే తాజాగా ఆయన పలు వెబ్‌సీరీస్ లను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నాడు. " ఎన్. శంకర్ టీవీ అండ్ ఫిల్మ్ స్టూడియో"బ్యానర్‌లో ఆయన నిర్మాతగా , ఆయన దర్శకత్వ పర్యవేక్షణలో చారిత్రాత్మక కథాంశాలతో రూపొందనున్న .. మూడు వెబ్‌సీరీస్‌ల విశేషాలు గురించి ఎన్.శంకర్ తెలియజేశారు. తెలంగాణ సాయిధ పోరాటం నుండి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు.. మొదటి వెబ్ సిరీస్... మహాత్మ జ్యోతీరావు పూలే స్ఫూర్తితో... రెండవ వెబ్‌సిరీస్ తెలంగాణ సాయిధ పోరాటంలో ప్రజలే, సైనికులుగా యుద్ధం చేయాల్సి వచ్చిన పరిస్థితులు, భూస్వామ్య వ్యవస్థ లో సామాన్యుల మీద జరిగిన దాడులు.. ప్రజలు,ముఖ్యంగా మహిళల ప్రతిఘటన మొదలుకుని, తెలంగాణ ప్రాంతం ఇండియన్ యూనియన్ లో కలపబడటం..ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడటం..ఆ తరువాత జరిగిన పరిణామాలు, పాలకుల నిర్ణయాలు..రాజకీయ, సామాజిక, ఆర్థిక అసమానతలు, ప్రజల తరఫున ఉద్యమాలు, విప్లవపార్టీల భావజాలం తో పాటు, ప్రజాస్వామ్య బద్దంగా జరిగిన పోరాటాల కొనసాగింపు గ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం, జరిగిన పోరాట నేపథ్యం..తెలంగాణ రాష్ట్రం ఏర్పడేంత వరకు, తెలంగాణ సమాజం లో , ఉద్యమాల్లో జరిగిన ఆటుపోట్లు, కవులు కళాకారులు మేధావులు పంచిన చైతన్యం, విద్యార్థుల, యువకుల త్యాగాలు, ప్రజల భాగస్వామ్యం, నిష్పక్షపాతంగా,ప్రజల కోణం లో అర్థవంతంగా,చూపించాలనే సంకల్పంతో ఈ వెబ్‌సీరీస్ కు శ్రీకారం చుడుతున్నాం. అక్టోబర్ నుంచి షూటింగ్ మొదలవుతుంది.. మూడోది బాబా సాహెబ్ అంబేద్కర్ (బయోగ్రఫీ కాదు) గారు, ఆయన ఈ దేశానికి , అట్టడుగు ప్రజలకు, అణగారిన వర్గాలకు ఇచ్చిన గొప్ప రాజ్యాంగ స్ఫూర్తిని , ఆయన వ్యక్తిగత జీవితంలో అనుభవించిన బాధలను, తన దృఢ సంకల్పం, వ్యక్తి నుండి వ్యవస్థగా తను మారడానికి మధ్య జరిగిని సంఘర్షణలు ఇతి వృత్తంగామూడో వెబ్ సిరీస్ వర్క్ జరుగుతుంది.